గురువారం 25 జనవరి 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

చేసిన పనులు ధైర్యంగా చెప్పుకునే పార్టీ టీడీపీ. తప్పులు చేసి పరదాలు కట్టుకుని తిరిగే పార్టీ వైసీపీ. ప్రభుత్వ జీవోలు బయటకు రాకుండా దాచిపెట్టారు. తప్పుడు, చీకటి జీవోలను వెబ్‌సైట్‌లో దాచిపెట్టారు. పద్ధతిలేని రాజకీయాలు చేసే వారి వల్ల లాభం లేదు. పేదలు లేని సమాజం చూడాలనేది నా జీవిత ఆశయం. పేదలను ఆదుకునేందుకు ప్రపంచంలోని తెలుగువారిని అనుసంధానిస్తా. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ-జనసేన గాలి ఉధృతంగా వీస్తోంది. సునామీలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## 27 నుంచి మూడు రోజులు రా.. కదలిరా సభలు



2

# అధైర్యం వద్దు.. అండగా ఉంటాం



- కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి ధైర్యం చెప్పిన భువనేశ్వరి
- నాలుగు కుటుంబాలకు పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం అందజేత

3



# అలుపెరుగని పోరు

- చారిత్రక ఉద్యమానికి తొలి పుట అమరావతి
- జీవన్మరణ పోరుకు 1500 రోజులు..
- అశువులు బాసిన వీరులు 275 మంది

## ఇంకా పోలీస్ పహారాలోనే గ్రామాలు

ఒక మహా నిర్మాణం మొదలైంది. కల నెరవేరకముందే -
విధ్వంసం ఆవిష్కృతమైంది. ఈ రెంటిమధ్య కాలం
-1500 రోజులు. పోరు నష్టం -275 ప్రాణాలు.
ఇదొక చారిత్రక బలిదానం. ఉద్యమ చరిత్రకు సుదీర్ఘ పర్వం. మొత్తంగా రాజధాని అమరావతి చుట్టూ సాగిన, సాగుతున్న మహా పోరాటం.
నమ్మకం నిలువునా
శిథిలమైనపుడు..
శకలాలే సైన్యంగా యుద్ధం ప్రకటించు - అంటాడొక విప్లవ కవి.

7



## కౌంట్‌డౌన్ కామెంట్రీ

11



ఇప్పటికిప్పుడు సీఎం పదవినుంచి దిగిపోయినా బాధపడను. దేవుడిని నమ్ముతా. అన్నీ ఆయనే చూస్తాడు. చంద్రబాబు విషయంలో ప్రతీకారమన్నది లేనే లేదు. కోర్టు తన పని తాను చేసింది.

తిరుపతి విద్యా సదస్సులో జగన్

చేసినంత చేసేసి..
దేవుడిపై భారము!
అనుభవించ తప్పదులే
వేసుకున్న పాపము!!

నోటిమాట-లెందుకులే
నొసటితోన వెక్కిరించి..
ఎగిరి గంతులేసినావు
బాబు మనసు నొప్పించి!!

తనదాకా వస్తె కదా
గుండె కోత తెలిసేది!
అధికారం మారినంక
అదే నీకు మిగిలేది!!

ఎగబాకుట దిగబాకుట
అంతా నీ ఇష్టమా!?
ఇచ్చినోళ్లె దించేస్తరు
అది వాళ్లకు కష్టమా!!

-మహాదేవ

# గోబెల్స్‌ని మించిపోయిన జగన్: అచ్చెన్నాయుడు



- టీడీపీ-జనసేన పొత్తుపై జగన్ కుయుక్తులు
- జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు
- సీట్ల సర్దుబాటు అంటూ సోషల్ మీడియాలో నకిలీ లేఖలు

2

# న్యాయవ్యవస్థనే ప్రలోభపెడతారా?

కేసులనుంచి బయటపడేందుకు జగన్ కుట్ర: వర్ల

2

### జగన్‌రెడ్డి ధనదాహానికి సహకార రంగం బలి

ముఖ్యమంత్రి సొంత ఖజానాకు రూ.1000 కోట్ల సొసైటీల సొమ్ము

- బుచ్చయ్య చౌదరి

4

### స్పీకర్ ఇన్నాళ్లూ నిద్రపోయాడా

- కూన రవికుమార్

- జగన్ కుట్రలో భాగంగానే గంటా రాజీనామా ఆమోదం

5

### టీడీపీకి ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు

- చిరంజీవిరావు

- జగన్‌రెడ్డిని నమ్మి మోసపోయిన వర్గాలన్నీ వైసీపీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తాయి

6

### రాజ్యసభ ఎన్నికలపై జగన్‌లో భయం

- గంటా శ్రీనివాసరావు

- అందుకే నా రాజీనామా ఆమోదం
- న్యాయపోరాటానికి సిద్ధం

6

## 27 నుంచి మూడు రోజులు
# రా.. కదలిరా సభలు

వైసీపీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట పట్టిన టీడీపీ అధినేత చంద్రబాబు రా కదలి రా సభలతో హోరెత్తిస్తున్నారు. వారం రోజుల విరామం అనంతరం ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు రా కదలిరా సభలు జరగనున్నాయి. 27, 28, 29వ తేదీల్లో ఆరు నియోజకవర్గాల్లో సభలు నిర్వహిస్తున్నారు. 27న పీలేరు, ఉరవకొండలో, 28న నెల్లూరు రూరల్, పత్తికొండలో, 29న రాజమండ్రి రూరల్, పొన్నూరులో చంద్రబాబు సభలు జరగనున్నాయి.

# గోబెల్సని మించిపోయిన జగన్
## - అచ్చెన్నాయుడు

అమరావతి: సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తల ప్రచారంలో జగన్ రెడ్డి గోబెల్స్‌ని మించిపోయాడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. టీడీపీ-జనసేన సీట్ల కేటాయింపులపై అసత్య కథనాలు ప్రచారం చేసే నీచ రాజకీయానికి తెరలేపాడని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు విమర్శించారు. దురుద్దేశంతో తప్పుడు నివేదికలు విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేకెత్తించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇలాంటి నీచ రాజకీయాలను ప్రజలు సహించరని జగన్ రెడ్డి గుర్తించాలి. టీడీపీ-జనసేన సీట్ల కేటాయింపు పేరుతో వైసీపీ నేతలు నకిలీ లేఖ విడుదల చేశారు. ఇందులో ఎటువంటి వాస్తవం లేదు. ఈ విషయాన్ని ప్రజలు, తెలుగుదేశం, జనసేన శ్రేణులు నమ్మొద్దు. తప్పుడు ప్రచారాలతో బతికే జగన్ రెడ్డి తుప్పు వదిలించే జాబితా త్వరలో అధికారికంగా విడుదల చేస్తాం. అంత వరకు ప్రజలు, పార్టీ శ్రేణులు జగన్ రెడ్డి తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.




# న్యాయవ్యవస్థనే ప్రలోభపెడతారా?
## కేసులనుంచి బయటపడేందుకు జగన్ కుట్ర: వర్ల

- హైకోర్టు జడ్జికి రూ. 2 కోట్ల వాచ్ లంచంగా ఇవ్వచూపటం సిగ్గుచేటు
- ధర్మారెడ్డి, వేమిరెడ్డిల తీరుపై సీబీఐ విచారణ జరగాలి
- ఈ వ్యవహారంలో జగన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి
- గాలి జనార్థన్ రెడ్డి బాటలోనే జగన్ రెడ్డి పయనం
- టీటీడీ ఈవో ధర్మారెడ్డి లాబీయింగ్ కింగ్, పైరవీ సామ్రాట్



అమరావతి: అనేక కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్‌రెడ్డి వాటినుండి బయటపడేందుకు న్యాయమూర్తులను ప్రలోభపెట్టే నీచానికి దిగజారాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. అందులో భాగంగానే జగన్ తరఫున టీటీడీ ఈవో ధర్మారెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెళ్లి హైకోర్టు న్యాయమూర్తికి అత్యంత ఖరీదైన వజ్రాలు పొదిగిన రూ.2 కోట్లకు పైగా విలువ చేసే వాచ్ ఇవ్వబోగా, నిజాయితీ పరుడైన ఆ న్యాయమూర్తి దానిని తిరస్కరించిన విషయం తాజాగా వెలుగులోకి వచ్చిందన్నారు. న్యాయమూర్తికి లంచం ఇవ్వబోయిన ధర్మారెడ్డి, వేమిరెడ్డిలపై సీబీఐ విచారణ జరిపించాలని వర్ల డిమాండ్ చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి పలు కేసుల్లో ముద్దాయి.. విచారణ సరిగా సాగితే యావజ్జీవ శిక్ష పడుతుందన్నారు. ఆయన కేసుల నుంచి బయటపడేందుకు ఎక్కని గడప లేదు, మొక్కని దేవుడు లేడు. నానా గడ్డితినైనా ఈ కేసుల నుంచి బయటపడాలని ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే 2021లో కరోనా సమయంలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి వద్దకు జగన్ తరఫున ధర్మారెడ్డి, వేమిరెడ్డి వెళ్లి రూ.2 కోట్లపైనే విలువ చేసే వజ్రాలు పొదిగిన బంగారు వాచ్ కానుకగా ఇవ్వబోయారు. ఢిల్లీలో పిలవని పేరంటానికి వెళ్లి ఆయనకు బంగారు వాచ్ ఇవ్వబోయారు. ఆయన నిజాయితీపరుడు కాబట్టి జగన్‌రెడ్డి తరఫున లంచం ఇవ్వబోయిన ఆ ఇద్దరిపై మండిపడ్డారు. తనకు లంచం ఇవ్వజూపిన ఇద్దరిపై సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేశారు. 2021లో జరిగింది ఇప్పుడు బయటకు వచ్చింది. దీనిపై జగన్ రెడ్డి సమాధానం ఇవ్వాలి. సుప్రీంకోర్టు కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. సుప్రీంకోర్టు దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలి కదా. హైకోర్టు జడ్జికి ధర్మారెడ్డి, వేమిరెడ్డి రూ.2 కోట్ల విలువైన వజ్రాల రిస్ట్ వాచ్ లంచం ఇవ్వజూపిన వ్యవహారంలో సీబీఐతో సుప్రీంకోర్టు ఎందుకు విచారణ జరిపించలేదు? ఇప్పటికైనా హైకోర్టు జడ్జి ఫిర్యాదుపై సీబీఐ విచారణ జరిపించాలి. జడ్జి రాసిన లేఖపైనా విచారణ జరిపించకపోతే న్యాయం ఎక్కడ అని వర్ల ప్రశ్నించారు.

### జగన్ మౌనం వీడాలి

గతంలో బళ్లారి గనుల దోపిడీదారు గాలి జనార్థన్ రెడ్డి కూడా బెయిల్ పై బయటకు రావడానికి జడ్జికి రూ.100 కోట్ల లంచం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నారు. ఆయన దారిలోనే జగన్ రెడ్డి వెళ్తున్నారు. జగన్ రెడ్డిపై సీబీఐ, ఈడీ కేసులు ఉన్నాయి. గాలి జనార్థన్ రెడ్డికి, జగన్ రెడ్డికి ఏంటి తేడా? ఇద్దరూ ఒక్కటే. వ్యవస్థలను మేనేజ్ చేసుకుని బతకుతున్నారు. జగన్‌రెడ్డి కేసుల్లో ఈ వాయిదాలేంటి? ఇంతి ముఖ్యమంత్రి కోర్టులోనే ఉంది. సమాధానం చెప్పాలి. దొంగకు తేలుకుట్టినట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. మీ మౌనానికి కారణాలేంటని వర్ల నిలదీశారు.

### లాబీయింగ్ కింగ్ ధర్మారెడ్డి

టీటీడీ ఈవో ధర్మారెడ్డి లాబీయింగ్‌లో సిద్ధహస్తుడు. పైరవీ సామ్రాట్. అతని బతుకంతా అంతే. తిరుమలకు వచ్చే ప్రతి వ్యక్తిని ప్రసన్నం చేసుకుని, ఢిల్లీలో వైఎస్ కుటుంబానికి అనుకూలంగా పైరవీలు చేస్తుంటాడు. గతంలో వివేకా కూతురు వైఎస్ సునీతకు హోం సెక్రటరీతో సమావేశం ఏర్పాటు చేయించింది ధర్మారెడ్డే. రఘురామకృష్ణరాజు వ్యవహారంలో మిలటరీ ఆసుపత్రిని మేనేజ్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ధర్మారెడ్డి లాంటి వ్యక్తి టీటీడీలో ఉండటం సిగ్గుచేటు. పైరవీకారుడు టీటీడీ ఈవోగా ఉండొచ్చా? ఢిల్లీ కంటోన్మెంట్ లో పనిచేస్తున్నప్పుడు ఆయనపై 14 సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి. ఇలాంటి వ్యక్తి టీటీడీలో ఉండొచ్చా? టీటీడీ డాలర్ల కుంభకోణంలో ధర్మారెడ్డి పీఏ ఆత్మహత్య చేసుకోలేదా? మీ ఆటలు ఇక సాగవు. ఈ వ్యవహారంతో ఇక మూడినట్లే. లంచం ఇచ్చినవారు కూడా నేరస్థులే. కేసు రిజిస్టర్ చేసి ఇద్దరినీ అరెస్ట్ చేయాలి. ఆ వాచీ కొనుగోలుకు వెచ్చించిన రెండు కోట్ల రూపాయలు ఎవరి ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ లో చూపించారో తేలాలి. జగన్ రెడ్డి దగ్గర తీసుకెళ్లారా, లేదా దేవుడి ఖాతాలో తీసుకెళ్లారో తేలాలి. మీ స్వామి జగన్‌రెడ్డిపై భక్తితో మా స్వామి ఏడుకొండల వాడి రిస్ట్ వాచ్ కొట్టేశారా? సీబీఐతో విచారణ జరిపించాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

# • కుక్క కాటు... చెప్పు దెబ్బ •

**నీలివార్త**

"ఇన్ని కార్యక్రమాలు గతంలో ఎందుకు లేవు? ఇదే రాష్ట్రం... ఇదే బడ్జెట్". ఉరవకొండ సభలో సీఎం జగన్

**నిప్పులాంటి నిజం**



చంద్రబాబు ప్రభుత్వానికి, తన ప్రభుత్వానికి ఉన్న బడ్జెట్ నిధులు సమానమనే జగన్ ప్రకటన పచ్చి అబద్ధం. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఖర్చు చేసింది 7 లక్షల కోట్ల కాగా, అందులో సంక్షేమానికి మూడు లక్షల కోట్లు ఖర్చు చేశారనేది నిజం. 4 ఏళ్ల 8 నెలల జగన్ పాలనలో ఇప్పటి వరకు 10 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేసి, అందులో సంక్షేమానికి ఖర్చు చేసింది 2.5 లక్షల కోట్లే. చేసేది తక్కువ, చెప్పేది గొప్ప...

### టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమంపై ఖర్చు

| సంవత్సరం | మొత్తం బడ్జెట్ (ఖర్చు) | ఏపీ బడ్జెట్‌లో సంక్షేమంపై ఖర్చు | శాతం |
|---|---|---|---|
| 2014-15 | 1,11,824 | 19133 | 17.11 |
| 2015-16 | 1,13,049 | 18574 | 16.43 |
| 2016-17 | 1,35,688 | 26025 | 19.18 |
| 2017-18 | 1,56,999 | 31934 | 20.34 |
| 2018-19 | 1,91,063 | 34793 | 18.21 |
| మొత్తం | 7,08,623 | 130458 | 19.15 |

### వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమంపై ఖర్చు

| సంవత్సరం | మొత్తం బడ్జెట్ (ఖర్చు) | ఏపీ బడ్జెట్‌లో సంక్షేమంపై ఖర్చు | శాతం |
|---|---|---|---|
| 2019-20 | 2,27,974 | 43,790 | 19.21 |
| 2020-21 | 2,24,789 | 40,000 | 17.79 |
| 2021-22 | 2,29,779 | 37,000 | 16.1 |
| 2022-23 | 2,57,257 | 31,500 | 12.24 |
| 2023-24 | 2,79,279 | | |
| మొత్తం | 12,19,078 | 1,52,290 | 16.2 |

- ఇన్ని కార్యక్రమాలు గతంలో లేవనే జగన్ మాట కూడా నిలువెల్లా అబద్ధమే. రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, చంద్రన్న బీమా, అన్న క్యాంటీన్లు, విదేశీ విద్యా లాంటి చంద్రన్న ప్రవేశపెట్టిన 120 సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు 1.14 లక్షల కోట్లు దారి మళ్లించారు. జాబ్ క్యాలెండర్ లేదు.
- నవరత్నాలు నవమోసాలయ్యాయి. అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో లక్ష కొట్టేస్తున్నాడు. డ్రైవర్‌కు పదివేలు ఇచ్చి పెట్రోల్ ధరలు, కరెంట్ బిల్లులు, పోలీస్ జరిమానాలు పెంచి లక్ష కొట్టేస్తున్నాడు.
- కొని తినే ప్రతి వస్తువు ధరలు పెంచి ఒక్కో కుటుంబంపై 57నెలల్లో 3లక్షల భారం మోపారు. ఇచ్చేది గోరంత... దోచేది కొండంత..ఇదే జగన్ రీతి.

# అధైర్యం వద్దు.. అండగా ఉంటాం

- కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి ధైర్యం చెప్పిన భువనేశ్వరి
- నాలుగు కుటుంబాలకు పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం అందజేత






కాకినాడ: చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మనస్తాపంతో మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పరామర్శించారు. కుటుంబ సభ్యులను కోల్పోయి దుఃఖంలో మునిగిపోయిన కుటుంబాలను ఓదార్చారు. పార్టీ కార్యకర్తలు తమ కుటుంబ సభ్యులేనని, వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నిజం గెలవాలి మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు బుధవారం జగ్గంపేట,పెద్దాపురం, తుని, కాకినాడ సిటీ నియోజకవర్గాల్లో పర్యటించారు. మొదటగా జగ్గంపేట నియోజకవర్గం, జగ్గంపేట మండలం, గుర్రంపాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త పడాల వీరబాబు(45) కుటుంబాన్ని పరామర్శించారు. వీరబాబు చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 19వ తేదీన గుండెపోటుతో మరణించారు. వీరబాబు భార్య మహాలక్ష్మి, కుమార్తెలు ఆశాజ్యోతి, హర్షిణి, తల్లి సూర్యాకాంతంలను భువనేశ్వరి ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించి బాసటగా నిలిచారు. అనంతరం పెద్దాపురం నియోజకవర్గం, పెద్దాపురం మండలం, కండ్రకోట గ్రామంలో పార్టీ కార్యకర్త బుద్ధాల సుబ్బారావు(70) కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమఅరెస్టును తట్టుకోలేక సుబ్బారావు గత ఏడాది సెప్టెంబర్ 10వ తేదీన గుండెపోటుతో మరణించారు. అయన భార్య చల్లాయమ్మ, కుమారులు సూరిబాబు, రాజబాబులను భువనేశ్వరి పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సుబ్బారావు కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం తుని నియోజకవర్గం, తేటగుంట గ్రామంలో పార్టీ కార్యకర్త ఈసరపు నూకరాజు(63) కుటుంబాన్ని భువనేశ్వరి కలిశారు. నూకరాజు కుమారులు రాజు, సత్తిబాబు, కుమార్తెలు నాగమణి, చిన్న నాగమణి, వరలక్ష్మిలను ఓదార్చారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నూకరాజు కుటుంబ సభ్యులకు రూ.3లక్షలు ఆర్థికసాయం అందించారు.

అనంతరం కాకినాడ సిటీ నియోజకవర్గం, 26వ వార్డులో పార్టీ కార్యకర్త చిక్కాల సత్యవతి(55) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో నియోజకవర్గంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. భావోద్వేగానికి గురై గుండెపోటుతో సభావేదిక మీదే సత్యవతి ప్రాణాలొదిలారు. సత్యవతి కుటుంబ సభ్యులను భువనేశ్వరి కలిసి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భువనేశ్వరిని చూసిన సత్యవతి భర్త చిక్కాల రామచంద్రరావు, కుమారుడు మనోజ్‌కుమార్, కుమార్తె నాగసాయిలక్ష్మి, కోడలు అలేఖ్య కన్నీరు మున్నీరుగా విలపించారు. వారిని భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. నలుగురు పార్టీ కార్యకర్తల కుటుంబాల పరామర్శ అనంతరం అమలాపురం నియోజకవర్గం, అమలాపురంలోని శ్రీ సత్యసాయి గార్డెన్స్‌లో రాత్రికి బస చేశారు.

## భువనమ్మకు అడుగడుగునా మహిళలు నీరాజనాలు...

నిజం గెలవాలి కార్యక్రమానికి వచ్చిన భువనేశ్వరిని కలిసేందుకు పార్టీ కార్యకర్తలు ఆయా నియోజకవర్గా ల్లో పెద్దఎత్తున తరలివచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

భువనమ్మా... మీకు మేము న్నాం... ధైర్యంగా ఉండండి అంటూ మహిళలు పెద్ద ఎత్తున స్పందించడం గమనార్హం. పురుషులను పక్కకు నెట్టి మరీ మహిళలు ముందు వరుసలోకి వచ్చి భువ నమ్మతో కరచాలనం చేసి సంఘీభావం తెలిపేందుకు పోటీపడ్డారు. తనను చూసేందుకు వచ్చిన మహిళలను భువనేశ్వరి ఆప్యాయంగా పలకరించారు. తనకు ధైర్యం చెప్పిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ముందుకు సాగారు. జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఎత్తు పీటపై నిలబడి అందరికీ అభివాదం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.









### ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో
## నేటి కార్యక్రమాలు

- ఉదయం 10:00 - అమలాపురం నియోజకవర్గం,జనుపల్లి గ్రామంలోని శ్రీసత్యనారాయణ గార్డెన్స్ విడిది కేంద్రం నుండి భువనేశ్వరి బయల్దేరతారు.
- 10:35-పి.గన్నవరం నియోజకవర్గం, ఐనవల్లి మండలం, ఎస్.మూలపాలెం గ్రామం గ్రామంలో మోరెంపూడి మీరాసాహెబ్ కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- 11:50 - అమలాపురం నియోజకవర్గం, ఉప్పు లగుప్తం మండలం,చల్లపల్లి గ్రామంలో సాలాది విశ్వనాథం కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- మధ్యాహ్నం 12:35-అమలాపురం నియోజకవర్గం, అల్లవరం మండలం, రెల్లుగడ్డ గ్రామంలో నడింపల్లి పల్లంరాజు కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- 01:20-అమలాపురం నియోజకవర్గం, అమలాపురం మండలం, పేరూరులో భోజన విరామం.
- 03:00- రాజోలు నియోజకవర్గం, మల్కిపురం మండలం, విశ్వేశ్వరపురం గ్రామంలో చెల్లుబోయిన నరసింహారావు కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- 03:45 - రాజోలు నియోజకవర్గం, రాజోలు మండలం, సోంపల్లి గ్రామంలో సారెళ్ల పెద్దిరాజు కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- సాయంత్రం 5:40 - మండపేట నియోజకవర్గం, కపిలేశ్వరపురం మండలం, నల్లూరు గ్రామంలో జొన్నకూటి రాజు కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- 6:45-మండపేట నియోజకవర్గం, మండపేట మండలం, పాలతోడు గ్రామంలో మండపల్లి ధర్మరాజు కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- రాత్రి 7:40-అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం, బలభద్రపురం గ్రామంలో బస చేస్తారు.

చైతన్యరథం

# జగన్‌రెడ్డి ధనదాహానికి సహకార రంగం బలి

## ముఖ్యమంత్రి సొంత ఖజానాకు రూ.1000 కోట్ల సొసైటీల సొమ్ము: బుచ్చయ్య

- నచ్చిన వారిని నామినేట్ చేసి, విచ్చలవిడిగా దోపిడీ
- సొసైటీల సొమ్ముని కూడా రంగులపిచ్చికి తగలేసిన జగన్
- ఓటమి భయంతో ఎన్నికలు పెట్టడం లేదు
- కోర్టులు చెప్పినా లెక్కలేదు

అమరావతి: జగన్‌రెడ్డి ధనదాహానికి రాష్ట్రసహకార రంగం బలైపోయిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. తన పార్టీవారిని, నచ్చినవారిని నామినేట్ చేసి సహకార సంఘాలను నింపేయడం ద్వారా ముఖ్యమంత్రి రూ.1000కోట్ల సొసైటీ సొమ్ము కాజేశాడని ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి ధనదాహానికి సహకార రంగం కుదేలైందన్నారు. నిధులు పక్కదారి పట్టించి స్థానిక సంస్థలు సహా, అన్ని వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసినట్టే ముఖ్యమంత్రి సహకార రంగాన్ని కూడా నిర్వీర్యం చేశాడు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు,సర్పంచ్‌లు,అధికారుల్ని నామమాత్రంగా మార్చి స్థానిక సంస్థల్ని నిర్వీర్యం చేసినట్టే,తనకు నచ్చిన వారిని సహకారసంఘాల్లో నియమిస్తూ ఆ వ్యవస్థని కూడా కోలుకోలేని విధంగా దెబ్బతీశాడు. కోర్టులు చెప్పినా, నాలుగేళ్లుగా సహకార సంఘాల్లో ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా మూడేళ్ల కోసారి ఎన్నికలు నిర్వహించాల్సిన సొసైటీల్లో, నచ్చిన వారిని నామినేట్ చేసి, సహకార బ్యాంకుల సొమ్మునీ ముఖ్యమంత్రి దోచేస్తున్నాడు. గోడౌన్ల పేరుతో, ఆర్బీకేల ముసుగులో సొసైటీల నిధుల్ని పక్కదారి పట్టిస్తున్నాడు.జగన్‌రెడ్డి నియమించిన వారే సహకార సంస్థల సొమ్ముని పక్కదారి పట్టిస్తున్నారు. కనీసం ధాన్యం తాలూకా డబ్బులు కూడా రైతులకు చెల్లించకుండా సొసైటీలు నిర్వీర్యం కావడం నిజంగా బాధాకరం. రైతులకు సకాలంలో ఇవ్వాల్సిన లోన్లు, ఇతర సొమ్ము ఇవ్వలేని దుస్థితికి సహకార సంఘాలు రావడానికి కారణం జగన్‌రెడ్డి, అతని పరివారం సాగిస్తున్న దోపిడీనే. ఆఖరికి ఈ ముఖ్యమంత్రి సొసైటీల సొమ్ముని కూడా తన రంగులపిచ్చికి తగలేశాడని బుచ్చయ్య దుయ్యబట్టారు.

### ముఖ్యమంత్రి సొంత ఖజానాకు రూ.1000 కోట్లు

నాలుగున్నరేళ్లలో సహకార సంఘాలు, సొసైటీలలో జరిగిన వ్యవహారాలపై ఆడిటింగ్ జరిపించి, తప్పులు జరిగిన చోట, తప్పుచేసిన వారిపై ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోలేదు? న్యాయస్థానాలు చెప్పిన సందర్భాల్లో కూడా ముఖ్యమంత్రి ఇంతవరకు విచారణ జరిపించి సొమ్ము తిన్నవారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ముఖ్యమంత్రే దొంగయితే ఇక చర్యలేముంటాయి? అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తుంటే, ముఖ్యమంత్రి తనకు అందాల్సిన సొమ్ము తనకు అందుతోందని నామినేషన్ల పద్ధతిలోనే కార్యక్రమాలన్నీ జరిపిస్తున్నాడు. కేంద్ర ప్రభుత్వ సూచనలు కూడా అమలు చేయకుండా, కేంద్రం నిధుల్ని కూడా పక్కదారి పట్టిస్తున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా సహకార రంగంలోని అవకతవకలపై సమగ్ర విచారణ జరగాలి. ఇప్పటివరకు 1000 కోట్లరూపాయల సహకార సంఘాల సొమ్ము ముఖ్యమంత్రి సొంత ఖజానాకు చేరింది. జగన్ నిర్వాకం, సహకార సొసైటీల నిర్వీర్యంతో రైతులు దారుణంగా నష్టపోయారు. రాష్ట్రవ్యాప్తంగా సహకార రంగంలో అవినీతి, అక్రమాలు తప్ప ఏముున్నది గర్వ కారణం అనే పరిస్థితికి వచ్చింది. నష్టాల్లో ఉన్న 7000లకు పైగా సొసైటీలు మూసేసి కొత్త సొసైటీలు ఏర్పాటు చేస్తానన్న హామీ కూడా జగన్ అమలుచేయ లేదు. సహకార రంగం నిర్వీర్యంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆఖరికి రైతులకు పంటల నష్ట పరిహారం ఇవ్వలేక, ముఖ్యమంత్రి వేలకోట్ల రూపాయల నష్టాన్ని వందల కోట్లుగా తగ్గించి చూపాడు. పాల డెయిరీ లను అమూల్ కు కట్టబెట్టి, రాష్ట్ర సంపదను అమూల్ కు దోచిపెట్టిన జగన్‌రెడ్డి పాడిరైతుల్ని కూడా మోసగించాడని బుచ్చయ్య విమర్శించారు.



### భయంతోనే ఎన్నికల నిర్వహణకు సాహసించడం లేదు

ఖాళీగా ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో ఎన్నికలు పెట్టడానికి కూడా జగన్ జంకుతున్నాడు. ఓటమి తప్పదన్న భయంతోనే జగన్‌రెడ్డి ఎక్కడా, ఎలాంటి ఎన్నికలు నిర్వహించడం లేదు. 151 మంది ఎమ్మెల్యేలు, దాదాపు 30మంది ఎంపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు అన్నీ తనచేతిలో ఉన్నా జగన్‌రెడ్డి సహకార సంఘాల ఎన్నికలకు ఎందుకు మొగ్గుచూపడు? ఏ విధమైన ఎన్నిక జరిపినా,టీడీపీ-జనసేన గెలుస్తాయన్న భయంతోనే ఎన్నికల నిర్వహణకు జగన్ సాహసించడం లేదని బుచ్చయ్య చౌదరి ఎద్దేవా చేశారు.

# జగన్ ఆడిన డ్రామా కోడికత్తి దాడి

## ఇందులో ఏ1 ముద్దాయి జగన్ మోహన్ రెడ్డే: వర్ల



విజయవాడ: గత అసెంబ్లీ ఎన్నికలలో గెలుపు కోసం జగన్ ఆడిన డ్రామాయే కోడి కత్తి దాడి అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. ఆంధ్రరాష్ట్రంలో అంటరానితనం విశృంఖలంగా ఉంది.. కానీ, అది బహిర్గతం కాకుండా దానిపైన రాజకీయ మేలి ముసుగు కప్పి ఉందన్నారు. కోడికత్తి శ్రీనుకు న్యాయం చేయాలంటూ సమతా సైనిక్ దళ్ బుధవారం విజయవాడలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వర్ల రామయ్య పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని ఆశపడ్డ ఒక దళిత యువకుడు ఐదేళ్లుగా జైల్లో మగ్గిపోవడం అంటరానితనమే అన్నారు. జనుపల్లి శ్రీను అనే దళిత యువకుడికి బెయిల్ రాకపోవడం అంటరానితనం తప్ప మరోటి కాదు. కోడికత్తి శ్రీను ఇతర అగ్రవర్ణాలకు చెందిన యువకుడైతే ఇన్నేళ్లు జైల్లో మగ్గిపోయేవాడు కాదు. ఇతర కుల సంఘాల మాదిరి దళిత సంఘాలకు ఆర్థిక స్వావలంబన ఉండదు గనుకనే కోడికత్తి శ్రీను ఐదేళ్లుగా జైల్లో ఉన్నాడు. భారతదేశ న్యాయ చరిత్రలో 307 సెక్షన్ కింద ఆరోపణ ఎదుర్కొంటూ రిమాండ్ ఖైదీగా ఐదేళ్లు జైల్లో ఉండటం ఎక్కడా, ఎన్నడూ జరగలేదు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ముఖ్యమంత్రి పీఠం అధిష్టించడానికి జగన్ మోహన్ రెడ్డి చేసిన కుట్రలో శ్రీను బలైపోయాడు. అధికారంలోకి రావడానికి జగన్‌రెడ్డి తొక్కిన అడ్డదారులకు కోడికత్తి శ్రీను ఉదంతం ఒక మంచి ఉదాహరణ. జగన్ మోహన్‌రెడ్డిని ఎవరో చంపబోయినట్లుగా...చావు తప్పి కన్ను లొట్టబోయినట్టుగా ఒక అద్భుతమైన డ్రామా సృష్టించారు. ఎన్ఐఏ ఈ కేసు దర్యాప్తును నిశితంగా విచారణ చేసినట్లైతే కోడికత్తి కేసులో ప్రధాన ముద్దాయి జగన్ మోహన్ రెడ్డే అని తేలుతుంది. ఈ కేసులో జగన్ మోహన్‌రెడ్డి కోర్టుకు హాజరై సాక్ష్యం ఎందుకు చెప్పడం లేదో అర్థం కావడం లేదు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కోసం శ్రీను అనే దళిత బిడ్డను వాడుకున్నాడు గనుక జగన్ మోహన్‌రెడ్డిని ఏ1 గా చేర్చాలని వర్ల డిమాండ్ చేశారు.

### జగన్ ఎందుకు కోర్టుకు రావడం లేదు: రామకృష్ణ

కోడికత్తి కేసులో జనుపల్లి శ్రీనుకు అన్యాయం జరిగిందని అందరూ అంటున్నారు. కోడికత్తి దాడి తాలూకు సానుభూతిని అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చిన జగన్ మాత్రం స్పందించడం లేదు. శ్రీను ఎటువంటి తప్పు చేసినా కోర్టు ద్వారా శిక్షించవచ్చు. కానీ విచారణ చేయకుండా, బెయిల్ రానీయకుండా ఐదేళ్లుగా జైల్లో ఉంచారు. సాక్ష్యం చెప్పడానికి జగన్ కోర్టుకు ఎందుకు రావడం లేదు? జైలులో శ్రీను నిరాహారదీక్ష చేస్తున్నారంటే.. ఒత్తిడి పెంచుతారా? అని కొంతమంది న్యాయవాదులు అంటున్నారు. ఒక ముద్దాయి విచారణ సాగకుండా ఐదేళ్లు జైలులో ఉండటం ఎంతవరకూ న్యాయమో ఆ న్యాయవాదులు చెప్పాలి. అధికారంలో ఉన్న వ్యక్తి సాక్ష్యం చెప్పడానికి రాకూడదని ఉందా?

12 కేసుల్లో జగన్ ముద్దాయిగా ఉన్నాడు.. ఆ కేసుల్లో కూడా కోర్టుకు రావడం లేదు. వేల కోట్ల డబ్బులు, అధికారం ఉంటే.. న్యాయ సూత్రాలు వర్తించవా? ఒక దళితుడు, పేదవాడు శ్రీను మాత్రం జైల్లో మగ్గిపోతున్నాడు. ఆ పేదవాడికి ఉన్న ప్రత్యా మ్నాయ మార్గాలు ఏమిటో మేధావులు చెప్పాలి. వివేకానంద్ రెడ్డి హత్య కేసులో దోషులు ఎవరో.. అక్కడి పిల్లలను అడిగినా చెబుతారు. కానీ సీబీఐ వాళ్లు మాత్రం ఇంతవరకూ దోషులను పట్టుకోలేక పోయారు. ప్రధాని మోదీ, జగన్‌లు కుమ్మక్కై ఈ కేసుల విషయంలో లాలూచీ పడి కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇది న్యాయవ్యవస్థకే సిగ్గుచేటు. ప్రజలు అసలు నమ్మాలా.. లేదా? అనే దానిపైనా చర్చ జరగాలి" అని సీపీఐ రామకృష్ణ అన్నారు.

# దివంగత నేత పరిటాల రవీంద్రకు టీడీపీ ఘన నివాళి



అమరావతి: టీడీపీ దివంగత నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఘన నివాళులర్పించింది. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే, గోరంట్ల బుచ్చయ్య చౌదరి సహా పలువురు నాయకులు పరిటాల రవి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ...హత్యారాజకీయాల్లో ఆరితేరిన ఈనాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కుట్రల వల్ల పరిటాల రవి హత్య కావించబడ్డాడు. ఎందరో యువకుల త్యాగం ఫలితంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుంది. పార్టీ కోసం పోరాడిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ రక్షణగా ఉంటుంది. కేసులు నుంచి తప్పించుకు తిరగటం జగన్ రెడ్డికి సహజమైపోయింది. ప్రభుత్వ వ్యతిరేకతను తట్టుకోవటం కోసం పోలిస్ యంత్రాగాన్ని దుర్వినియోగం చేసున్న రాక్షస ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, కూన రవికుమార్, మాజీ మేయర్లు పంతం రజిని శేషకుమారి, కోనేరు శ్రీధర్, పార్టీ నాయకులు కొత్త నాగేంద్రబాబు, ఏవీ రమణ, పరుచూరి కృష్ణ, శంకర్ నాయుడు, పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరలు పాల్గొన్నారు.

### కోడికత్తి శ్రీను బెయిల్‌పై

## హైకోర్టులో తీర్పు రిజర్వ్

అమరావతి: కోడికత్తి కేసులో నిందితుడు శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. హత్యాయత్నం కేసులో నాలుగున్నరేళ్లకు పైగా నిందితుడు జైల్లో మగ్గుతున్నాడని, బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ గతంలో ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అక్కడ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సీఎం జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని, దీంతో నిందితుడు జైల్లోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంతకాలం జైల్లో ఉండటం సరికాదని కోర్టుకు వివరించారు. వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

# స్పీకర్ ఇన్నాళ్లూ నిద్రపోయాడా: కూన

- జగన్ కుట్రలో భాగంగానే గంటా రాజీనామా ఆమోదించిన స్పీకర్
- ఆసరా పేరుతో జగన్ అబద్ధాలు, అసత్యాలు
- డబ్బు పిచ్చితో కల్తీ మద్యం అమ్ముతూ తాళిబొట్లు తెంపేవాడిని..
- సొంత తల్లి, చెల్లిని మెడపట్టి గెంటిన వాడిని అక్కచెల్లెమ్మలు నమ్ముతారా?
- పింఛన్ల చెల్లింపు, ఇళ్లపట్టాలు, ఇంటినిర్మాణం, ఆసరా, అమ్మఒడి సహా అన్నింట్లోనూ మహిళలకు మోసమే
- చంద్రబాబు కోటిమంది డ్వాక్రామహిళలకు ఒక్కొక్కరికీ రూ.20వేలు ఇచ్చారు
- జగన్‌రెడ్డి ఇప్పటివరకు రూ.15వేలు మాత్రమే ఇచ్చాడు
- టీడీపీ ప్రభుత్వంతో పోలిస్తే ఆర్థికసాయంలోనూ, లబ్దిదారుల సంఖ్యలోనూ జగన్ కోత పెట్టాడు



అమరావతి: ఇటీవల ఉరవకొండ బహిరంగసభలో జగన్‌రెడ్డి యథాప్రకారం తన అబద్ధాల పరంపర కొన సాగించాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ విమర్శించారు. ఒక పక్క ఆసరా పేరుతో మహిళలకు టోకరా వేస్తూ మరోపక్క అనర్ఘళంగా సత్యాలు చెప్పాడని, కల్తీమద్యం అమ్మిస్తూ మహిళల మాంగల్యాలు తెంపుతున్న ముఖ్యమంత్రి ఏ రకంగా మహిళలకు అండగా నిలుస్తున్నాడో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఆదేశాలతోనే స్పీకర్ ఇప్పుడు హడావుడిగా టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామా ఆమోదించాడని తప్పుబట్టారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను నిరసిస్తూ ఎమ్మెల్యే పదవికి గంటా రాజీనామా చేసి మూడేళ్లు అవుతుంటే, ఇప్పుడు స్పీకర్ ఆ రాజీనామాను ఆమోదించడమేంటి? ఇన్నేళ్లు ఆయన నిద్రపోయాడా? పార్లమెంటరీ సాంప్రదాయాలకు విరుద్ధంగా గంటా రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. స్పీకర్ ప్రవర్తన ఎప్పుడూ వింతగానే ఉంటుంది. రాజ్యజభ ఎన్నికల భయంతో కుట్రపూరితంగా జగన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలతోనే టీడీపీ ఎమ్మెల్యే గంటా రాజీనామాను స్పీకర్ ఆమోదించాడు. వచ్చే ఎన్నికల్లో ఆముదాలవలస ప్రజలు స్పీకర్ చీటీ చింపడానికి సిద్ధంగా ఉన్నారు. స్పీకర్ ఇష్టానుసారం వ్యక్తిగత నిర్ణయాలు తీసుకుంటానంటే చూస్తూ ఊరుకోం. ఎవరైనా పార్లమెంట్ ప్రాక్టీసెస్‌కు అనుగుణంగానే వ్యవహరించాలి. గంటా రాజీనామా ఆమోదం సహా, వైసీపీలో చేరిన టీడీపీ ఎమ్మెల్యేల వ్యవహారంపై న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తామని రవికుమార్ స్పష్టం చేశారు.

**జగన్‌కు తగిన బుద్ధి చెబుతారు**

2014-19 మధ్యకాలంలో చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని కోటి మంది డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున అందించారు. 2019 నుంచి నేటివరకు జగన్‌రెడ్డి పాలనలో ఒక్కో డ్వాక్రా మహిళ పొందిన లబ్ధి కేవలం రూ.15 వేలు మాత్రమే. ఆర్థికసాయం అందించడంలోనే కాకుండా డ్వాక్రా మహిళల సంఖ్యలో కూడా జగన్‌రెడ్డి కోతపెట్టాడు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డ్వాక్రా మహిళల సంఖ్య కోటి 14లక్షల మంది అయితే, ఆసరా పేరుతో 79లక్షల మందికే అరకొరసాయం అందించడం ఎలాంటి చేయూతో జగన్‌రెడ్డి చెప్పాలి. అబద్ధాలనే నమ్ముకున్న జగన్ రెడ్డికి వలువలు విప్పి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కూన అన్నారు.

**సున్నావడ్డీకి మంగళం పాడాడు..**

డ్వాక్రా మహిళలకు సున్నావడ్డీకే రుణాలు ఇస్తానన్న హామీని కూడా జగన్‌రెడ్డి విస్మరించాడు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సున్నావడ్డీతో సరిపెట్టి,ఏపీ ప్రభుత్వం నుంచి పైసా కూడా సాయం అందించకుండా సున్నావడ్డీ రుణాల హామీకి మంగళం పాడాడు. జగన్‌రెడ్డి ఇప్పటి వరకు చేసిన అప్పులు రూ.13లక్షల కోట్లు.. ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం రూ.10లక్షల కోట్లు. మొత్తం రూ.23లక్షల కోట్లలో జగన్‌రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో మహిళలకు ఇచ్చిన సొమ్మెంత? వారికి ఇస్తుంది గోరంత అయితే.. వారి నుంచి దోచేస్తున్నది కొండంత. ఇదే నిజమని కూన స్పష్టం చేశారు.

**ఆడబిడ్డలపై దారుణాలకు తెగబడిన దుర్మార్గులపై చర్యలేవీ?**

ఆడబిడ్డలకు తాను అండగా ఉన్నానంటున్న జగన్‌రెడ్డి మాటలు పచ్చిఅబద్ధాలు. గత ఐదేళ్లగా మహిళలపై జరిగిన అత్యాచారాలు, నేరాలపై ఆయనేం సమాధానం చెబుతాడు? తాడేపల్లి ప్యాలెస్‌కు కూతవేటు దూరంలో యువతిపై అత్యాచారం జరిగితే నిందితుల్ని జగన్‌రెడ్డి శిక్షించాడా? సొంత నియోజకవర్గం పులివెందులలో నాగమ్మ అనే దళితమహిళ దారుణంగా హత్యాచారానికి గురైతే ముఖ్యమంత్రి ఆమె కుటుంబానికి న్యాయం చేశాడా? దారుణానికి ఒడిగట్టిన దుర్మార్గుల్ని శిక్షించాడా? ఇదేనా ఆడబిడ్డలకు అండగా ఉండటమంటే?

తల్లిని, చెల్లిని గెంటేసి,సొంతపిన్ని తాళిబొట్టు తెంచిన వ్యక్తిని ఆడబిడ్డలునమ్ముతారా? కల్తీమద్యాన్ని మూడు రెట్లు అధిక ధరకు అమ్ముతున్న జగన్‌రెడ్డి, పేదల కష్టార్జితాన్ని అడ్డగోలుగా దోచుకుంటున్నాడు. నాసిరకం మద్యాన్ని అమ్మి,పేదల ప్రాణాలతో వ్యాపారం చేస్తూ, ఆడబిడ్డల తాళిబొట్లు తెంచుతున్నాడు. జగన్‌రెడ్డి అమ్మిస్తున్న నాసిరకం మద్యంతాగి వేలమంది ప్రాణాలు కోల్పోయారు. సొంత పిన్ని తాళి తెంచిన జగన్‌రెడ్డి, రాష్ట్రంలోని మహిళల్ని రక్షిస్తానంటే నమ్ము తారా? ఆస్తిలో సమానహక్కు ఇవ్వాల్సిన సొంతచెల్లిని మెడపట్టి బయటకు గెంటిన జగన్‌రెడ్డా... ఆడబిడ్డల్ని రక్షించేది? తల్లిని ఇంటినుంచి గెంటేసిన జగన్‌రెడ్డి రాష్ట్రంలోని మహిళలకు అండగా ఉంటాడా? ఈ ప్రశ్న లకు ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలి. జగన్‌రెడ్డి నిజంగా మనిషైతే, ఆయనలో ఏ మాత్రం మానవత్వమున్నా తన చెల్లి, తల్లి, పిన్ని విషయంలో తాను వ్యవహరించిన తీరుపై నోరు విప్పాల్సిందేనని కూన డిమాండ్ చేశారు.

**రూ.23 లక్షల కోట్లలో పేదలకు ఇచ్చింది కేవలం రూ.2.48లక్షల కోట్లే**

జగన్‌రెడ్డి దోపిడీకి అంతేలేదు. నాడు-నేడు, అమ్మ ఒడి, ఆసరా, చేయూత, విద్యా దీవెన ఇలా పథకం ఏదైనా అన్నింట్లో దోపిడీనే. ఇసుక, మద్యం, ఖనిజ సంపద, ప్రకృతి సంపద దోపిడీ మరో ఎత్తు. ఈ దోపిడీలు చాలవన్నట్లు నిత్యావసరాల ధరలు పెంచి, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజల కష్టార్జితాన్ని దోచేస్తున్నాడు. ఉచితంగా పేదలకు ఇళ్లు ఇస్తానని మాటతప్పి, ఓటీఎస్ పేరుతో ఒక్కో ఇంటి నుంచి రూ.10వేల నుంచి రూ.30వేల వరకు లాక్కున్నాడు. జగన్ రెడ్డి ఇచ్చిన ఓటీఎస్ కాగితాలు చివరకు దేనికీ పనికి రాకుండా పోయాయి. సెంటు పట్టాలు, ఇళ్ల నిర్మాణం పేరుతో మహిళల్ని అప్పుల పాలు చేశాడు. చంద్రబాబునాయుడు పేదల సొంతింటి కలను నెరవేర్చ డం కోసం అత్యాధునిక హంగులతో నిర్మించిన టిడ్కో ఇళ్లను కూడా పాడు పెట్టాడు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి ఇస్తున్న రూ.1.50 లక్షల సొమ్ము తప్ప, జగన్‌రెడ్డి ఏ పేద కుటుంబానికైనా రాష్ట్ర ఖజానా నుంచి రూపాయి ఇస్తున్నాడా? అప్పులు చేసిన సొమ్ము... రాష్ట్ర ఖజానాకు వస్తున్న ఆదాయం అంతా ఎటు పోతోంది? ఆదాయం, అప్పులు కలిపి వచ్చిన మొత్తం రూ.23లక్షల కోట్ల సొమ్ములో జగన్‌రెడ్డి బటన్ నొక్కుడు ద్వారా ఇప్పటివరకు పేదలకు ఇచ్చింది రూ.2.48లక్షల కోట్లు అయితే, మిగిలిన సొమ్మంతా ఎటుపోయింది? జగన్‌రెడ్డి ఆ సొమ్ముని బెంగుళూరు ప్యాలెస్‌కు చేర్చాడా..లేక ఇడుపుల పాయకు చేర్చాడా? అంగన్‌వాడీ జీతాలు జూన్‌లో పెంచుతానని చెప్పడానికి జగన్‌రెడ్డికి సిగ్గుందా? ఇంకా ఆయన్ని ముఖ్యమంత్రిగా కొనసాగించడానికి ప్రజలు సిద్ధంగా లేరని తెలిసీ, ఇలా అబద్ధాలతో అంగన్ వాడీ సిబ్బందిని వంచిస్తున్నాడని కూన మండిపడ్డారు.

**పింఛన్ల చెల్లింపులోనూ వంచనే...**

సామాజిక పింఛన్ల చెల్లింపులో కూడా జగన్‌రెడ్డి వృద్ధులు, వికలాంగులు, వితంతువుల్ని మోసగించాడు. చంద్రబాబు రూ.200ల పింఛన్ ను రూ.2వేలకు పెంచితే, జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే రూ.3వేలు ఇస్తానని నాలుగున్నరేళ్ల తర్వాత చివరిదశలో ఈ నెలలో రూ.3వేలు ఇచ్చాడు. పింఛన్ లబ్ధిదారుల సంఖ్యలో కూడా కోతపెట్టాడు. విడతలవారీగా పింఛన్లు పెంచుతానని చెప్పి, ఐదేళ్లలో ఒక్కో లబ్ధిదారుడికి రూ.30వేలు ఎగ్గొట్టాడు. 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చేనాటికి రాష్ట్రంలో 34 లక్షల మంది పింఛన్ పొందేవారుంటే, చంద్రబాబు 2018 నాటికి ఆ సంఖ్యను 56 లక్షలకు పెంచారు. జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో పెంచిన పింఛన్ లబ్ధిదారుల సంఖ్య కేవలం7 లక్షలు మాత్రమే. చంద్రబాబు ఐదేళ్లలో 22 లక్షల మందికి అదనంగా పింఛన్లు ఇచ్చారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో పాటు, చర్మకారులు, డప్పుకళాకారులు, ఒంటరి మహిళలు, హిజ్రాలకు కూడా చంద్రబాబు పింఛన్లు అందించారని కూన తెలిపారు.

## సాక్షి మీడియా యజమాని భారతి రెడ్డి కూడా తన భార్య కాదంటాడా?

తనకు పేపర్ లేదు.. టీవీ లేదు అని చెప్పుకోవడానికి జగన్‌రెడ్డికి సిగ్గుందా? సాక్షి పత్రిక నీది కాకపోతే, భారతిరెడ్డి కూడా నీ భార్య కాదా జగన్‌రెడ్డి? సాక్షి ఛానెల్ నీది కాకపోతే, ఆదే ఛానల్‌కు నీ భార్య భారతిరెడ్డి ఎలా యజమానిగా వ్యవహరిస్తున్నారు? మహిళల రక్షణ కోసం తీసుకొచ్చానని చెప్పుకున్న దిశా యాప్ ఏమైందో జగన్‌రెడ్డి చెప్పాలి. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం 2022లో రాష్ట్రంలో మహిళలపై 25,503 అఘాయిత్యాలు జరిగాయి. దీనికి జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతాడు? గన్ కంటే ముందు జగన్ వస్తాడన్న మంత్రి రోజా ఏం చెబుతుంది? తాను చెప్పిన గన్ ఎక్కడుందో, ఏ తలుపులో దూరిందో ఆమె నోరు విప్పాలి. జాతీయస్థాయిలో మహిళలపై జరుగు తున్న నేరాల రేటు 64.4శాతం ఉంటే, ఏపీలో అ రేటు 99.2శాతం ఉండటం జగన్‌రెడ్డి ఘనత కాదా? మహిళా భద్రతలో జగన్‌రెడ్డి డొల్లతనం ఎలాంటిదో చెప్పడానికి ఈ వివరాలే నిదర్శనం. ఈ లెక్కలన్నీ పార్ల మెంట్ సాక్షిగా కేంద్ర హెూంమంత్రిత్వ శాఖే బయట పెట్టింది. దేశ వ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో మూడోవంతు ఏపీలోనే జరుగుతున్నట్టు తేల్చింది. మహిళ హెూంమంత్రిగా ఉన్న రాష్ట్రంలో జగన్‌రెడ్డి హయాంలో 30వేల మంది చిన్నారులు, మహిళలు అదృశ్యం అయ్యారు. వారంతా ఏమైపోయారో.. ఎక్క దున్నారో హెూంమంత్రి తానేటి వనిత సమాధానం చెప్పాలి. మహిళల్ని ఉద్ధరించాను అంటున్న జగన్ రెడ్డి మాటలు పచ్చి అబద్ధాలు అనడానికి ఇంత కంటే నిదర్శనం ఏం కావాలని కూన ప్రశ్నించారు.

## 50 మంది వైసీపీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు: గోరంట్ల

- రానున్న రోజుల్లో వైసీపీ ఖాళీ
- గంటా రాజీనామాపై మూడేళ్లుగా ఏం చేశారు
- అన్ని వ్యవస్థలను జగన్ ధ్వంసం చేశారు



అమరావతి: వైసీపీ ఎమ్మెల్యేలు 50 మంది తమతో టచ్‌లో ఉన్నారని టీడీపీ పొలిగోరంట్ల బుచ్చయ్య చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. రానున్న రోజుల్లో వైసీపీ ఖాళీ అవుతుందని చెప్పారు. టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామాపై మూడేళ్లుగా ఏం చేశారని ప్రశ్నించారు. రాజ్యసభ ఎన్నికల ఓటమి భయంతోనే గంటా రాజీనామాను ఇప్పుడు హడావుడిగా ఆమోదించారని మండిపడ్డారు. రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ తరపున అభ్యర్థిని నిలబెట్టాలని తమ అధినేత చంద్రబాబును కోరుతున్నానని చెప్పారు. టీడీపీ అభ్యర్థిని నిలబెడితే తాము గెలిపించుకుంటామని అన్నారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పరిటాల రవి వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను ధ్వంసం చేశారని గోరంట్ల విమర్శించారు. ఎక్కడ చూసినా అవినీతే కనపడుతోందని... చివరకు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పేరుతో కూడా దోచుకున్నారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ అవినీతిని బట్టబయలు చేస్తామని చెప్పారు. జగన్ పాలనలో దళితులు, బీసీలు, బలహీనవర్గాలపై దాడులు జరిగాయన్నారు.

## వైఎస్ వివేకా హత్య కేసు నిందితుడు దస్తగిరికి బెయిల్

అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉండి ఆపై అప్రూవర్‌గా మారిన షేక్ దస్తగిరికి ఏపీ హైకోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. ఒక కిడ్నాప్ కేసులో గత 85 రోజుల నుంచి కడప జైలులో షేక్ దస్తగిరి రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ క్రమంలో బెయిల్ మంజూరు చేయాలంటూ దస్తగిరి తరపున హైకోర్టులో న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం హైకోర్టులో పిటిషన్ విచారణకు వచ్చింది. దస్తగిరి తరపున జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. కిడ్నాప్ కేసులో దస్తగిరిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు అదుపులోకి తీసుకున్నారని... ఎన్నికల దృష్ట్యా దస్తగిరిపై ఏపీ పోలీసులు పలు అక్రమ కేసులు నమోదు చేశారని కోర్టు ముందు వాదించారు.

ఎన్నికల వేళ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు ప్రభావం ఉండకూడదనే భావన తో దస్తగిరిని జైల్లోనే నిర్బంధించి సీఎం జగన్ అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. జగన్, వైఎస్ అవినాష్‌రెడ్డి వలన తన ప్రాణాలకు ముప్పు ఉందని ఇప్పటికే పలు సందర్భాల్లో దస్తగిరి ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని కూడా న్యాయవాది కోర్టు ముందు ఉంచారు. అయితే ఇదే సమయంలో దస్తగిరిపై అక్రమ కేసులు బనాయిస్తు న్నారని అందువలన బెయిల్ ఇవ్వాలి అంటూ హైకోర్టులో న్యాయవాది వాదించారు. దస్తగిరి తరపున, అలాగే ప్రభుత్వం తరపున వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు.. దస్తగిరికి బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ రావడంతో గురువారం ఉదయం లోపు కడప జైలు నుంచి దస్తగిరి విడుదలయ్యే అవకాశం ఉంది.

# టీడీపీకి ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు: చిరంజీవిరావు

- జగన్‌రెడ్డిని నమ్మి మోసపోయిన వర్గాలన్నీ వైసీపీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తాయి
- బూతులు మాట్లాడే సొంతపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు జగన్‌రెడ్డి స్టార్ క్యాంపెయినర్లు కాదా?
- దుష్ప్రచారం చేసే సాక్షి మీడియా జగన్ ప్రధాన స్టార్ క్యాంపెయినర్ కాదా?
- జగన్ విసిరే చిల్లరకోసం పనిచేస్తున్న 150కి పైగా యూట్యూబ్ ఛానళ్లు వైసీపీ స్టార్ క్యాంపెయినర్లు కాదా?

అమరావతి: తెలుగుదేశం పార్టీకి ప్రజలే స్టార్ క్యాంపెయినర్లని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు అన్నారు. మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో కలిసి మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం చిరంజీవిరావు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పక్క రాష్ట్రాల్లో స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారు.. తనకు అలాంటి వారు ఎవరూలేరని జగన్మోహన్ రెడ్డి ఉరవకొండ సభలో సన్నాయి నొక్కులు నొక్కాడని విమర్శించారు. టీడీపీకి దేశవ్యాప్తంగా స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారంటే, ముఖ్యంగా ప్రజలు అండగా నిలవడానికి కారణం ఏమిటో ముఖ్యమంత్రే ఆలోచించుకోవాలని హితవు పలికారు.

### దుష్ప్రచారం చేసే సాక్షి మీడియా ప్రధాన స్టార్ క్యాంపెయినర్ కాదా?

అన్నిరంగాల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డి పక్షాన స్టార్ క్యాంపెయినర్లుగా ఎవరైనా పనిచేస్తారా? వేరే పార్టీల్లో స్టార్ క్యాంపెయినర్లు ఏర్పడటానికి కారణం జగన్‌రెడ్డి విధానాలు.. అసమర్థ పాలనే. రోడ్లు బాగుంటే తెలంగాణ, దారుణంగా ఉంటే తెలంగాణ అన్న కేటీఆర్ వ్యాఖ్యలే జగన్‌రెడ్డి పాలనకు నిజమైన నిదర్శనాలు కావా? జగన్‌రెడ్డి పార్టీలో కూడా చాలామంది స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పోటీలు పడి బూతులు మాట్లాడే వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులంతా జగన్‌రెడ్డి కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్న స్టార్ క్యాంపెయినర్లే కదా! మహానటుల్ని కూడా తలదన్నేలా నటించే వైసీపీ నేతలు జగన్‌రెడ్డి స్టార్‌క్యాంపెయినర్లు కాదా? జగన్‌రెడ్డి కోసం ఉన్నవి లేనట్లు..లేనివి ఉన్నట్లు వక్రీకరిస్తూ సినిమాలు తీస్తూ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్న దర్శక, నిర్మాతలు స్టార్ క్యాంపెయినర్లు కాదా? వీరందరి కంటే మిన్నగా తప్పుడు రాతలు.. తప్పుడు కథనాలతో ప్రజల్ని నిత్యం మోసగిస్తూ, వారిని ఏమారుస్తున్న సాక్షి మీడియా జగన్‌రెడ్డి అసలైన స్టార్ క్యాంపెయినర్ కాదా? జగన్ చెప్పిందే తమకు వేదవాక్కు అన్నట్టుగా పనిచేస్తున్న 150కి పైగా యూట్యూబ్ ఛానళ్లు వైసీపీ స్టార్ క్యాంపెయినర్లు కాదా? లక్షలాది వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది జగన్‌రెడ్డి స్టార్ క్యాంపెయినర్లు కాదా? రైతులు భూములకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకాలపై తన బొమ్మ ముద్రించుకోవడం జగన్‌రెడ్డి చేసున్న స్టార్ క్యాంపెయినింగ్ కాదా? సర్వే రాళ్లపై, ఆడుదాం ఆంధ్రాక్రీడల కిట్లపై,చిన్నారులకు ఇచ్చే బ్యాగులు, పుస్తకాలపై తన బొమ్మలు వేసుకోవడం జగన్‌రెడ్డికి ఉన్న స్టార్ క్యాంపెయినింగ్ పిచ్చికాదా? ప్రభుత్వ భవనాలు, పాఠశాలలపై వేలకోట్ల ప్రజల సొమ్ము తగలేసి మరీ తన పార్టీ రంగులు వేసుకోవడం, మహానుభావుడు, భారతరత్న అంబేద్కర్ పేరు తీసేసి విదేశీవిద్య పథకానికి తనపేరు పెట్టుకోవడం జగన్‌రెడ్డి స్టార్ క్యాంపెయినింగ్ పిచ్చికి నిదర్శనం కాదా? దివంగత ఎన్టీఆర్ ఏర్పాటు చేసిన ఆరోగ్య విశ్వ విద్యాలయానికి ఆయన పేరు తీసేసి, తన తండ్రి పేరు పెట్టుకోవడం జగన్‌రెడ్డి స్టార్ క్యాంపెయినింగ్‌లో భాగం కాదా అని చిరంజీవి



రావు వ్యంగ్యంగా ప్రశ్నలు సంధించారు. సమయం, సందర్భం లేకుండా మహిళలు, చిన్నారులనే ఇంగితం లేకుండా వారి ఎదుట జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం ఎలాంటి ప్రచారమో ముఖ్యమంత్రే చెప్పాలని నిలదీశారు.

### ఎప్పుడెప్పుడు సాగనంపుదామా అని చూస్తున్నారు

ఏటా జాబ్ క్యాలెండర్ ఇచ్చి, ఏటా డీఎస్సీ నిర్వహించి యువతకు ఏటా ఉద్యోగాలు ఇస్తాను.. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న జగన్ మాటలు నమ్మి మోసపోయిన యువతే వచ్చే ఎన్నికల్లో జగన్‌కు వ్యతిరేకంగా స్టార్ క్యాంపెయినింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అధికారంలోకి వచ్చిన 6నెలల్లో ఏదైనా ప్రాజెక్ట్ ప్రారంభించినా, మంచి చేసినా అది నాయకుడి నిజమైన చిత్తశుద్ధి అన్న జగన్‌రెడ్డి... ఎన్నికలకు 6నెలల ముందు గ్రూప్ ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వడం యువతను మోసగించడం కాదా? గ్రాడ్యుయేట్ల ప్రతినిధిగా ముఖ్యమంత్రిని అడుగుతున్నాను. డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేస్తారో సమాధానం చెప్పాలి. రివర్స్ పీఆర్సీతో వంచించిన జగన్‌రెడ్డి నిర్వాకంతో ప్రభుత్వ ఉద్యోగులంతా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా స్టార్ క్యాంపెయినింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేసి రిటైరైన వేలాది పింఛన్ దారులు కూడా వారిబాటలోనే నడవడానికి సిద్ధంగా ఉన్నారు. జగన్‌రెడ్డి దోపిడీతో నాడు-నేడు పథకం అభాసుపాలైతే, ఎందరో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఉద్యోగాలు చేయలేక, పనిఒత్తిడి భరించలేక బలవన్మరణాలకు పాల్పడ్డారు. అలా మరణించిన వారి కుటుంబాలతో పాటు, ఎందరో ఉపాధ్యాయులు కూడా జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా స్టార్ క్యాంపెయినింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరుతో జగన్‌రెడ్డి ఆడిన నాటకాలతో ఉన్నతవిద్యను కోల్పోయిన యువతకూడా ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్టార్ క్యాంపెయినింగ్‌కు సిద్ధంగా ఉంది. లక్షా 25వేల మంది అంగన్‌వాడీ సిబ్బంది జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా స్టార్ క్యాంపెయినర్లుగా మారారు. తన హయాంలో రోడ్లు కూడా వేయలేని జగన్ రెడ్డి అసమర్థత కారణంగా ప్రమాదాల బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్టార్ క్యాంపెయినింగ్ చేస్తామంటున్నారు.

జగన్‌రెడ్డి సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు కూడా వైసీపీకి వ్యతిరేకంగా స్టార్ క్యాంపెయినింగ్ చేయడానికి రెడీ అయ్యారు. వీరందరితోపాటు ప్రధానంగా జగన్‌రెడ్డి పాలనలో సర్వం కోల్పోయిన దళితులు, బీసీలు, మైనారిటీలు కూడా ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలకోసం స్టార్ క్యాంపెయినింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అందరికంటే ముందు జగన్‌రెడ్డి కల్తీ మద్యంతో సర్వం కోల్పోయిన మహిళలు వైసీపీ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు సాగనంపుదామా అని ఎదురుచూస్తున్నారని చింజీ విరావు స్పష్టం చేశారు. ప్రజలతో పాటు, మేధావులు, విద్యావంతులు, సమాజహితం కోరేవారు, రాష్ట్రాభివృద్ధిని కాంక్షించేవారు రాష్ట్రం కోసం, మన బిడ్డల భవిష్యత్ కోసం ఎవరు నిబద్ధతతో, నిజాయితీతో పనిచేస్తారో ఆలోచించాలని సూచించారు.

---

విశాఖ శారదా పీఠానికి...

# హైకోర్టులో ఎదురు దెబ్బ

**- తిరుమలలో చేపట్టిన నిర్మాణాలు నిలిపివేయాలని ఆదేశం**




అమరావతి: విశాఖ శారదా పీఠానికి ఏపీ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. తిరుమలలో శారదా పీఠం చేపట్టిన నిర్మాణాలు నిలిపివేయాలని బుధవారం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శారదా పీఠం, టీటీడీకి నోటీసులు జారీ చేసింది. నిర్మాణాల్లో జరిగిన అతిక్రమణలు తేల్చేందుకు అడ్వకేట్ కమిషనర్ నియమించింది. అలాగే భవన నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. భద్రత విషయంలో రాజీ పడలేమని కోర్టు తేల్చి చెప్పింది. శారదాపీఠం అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా.. టీటీడీ చర్యలు తీసుకోవడం లేదంటూ తిరుమలక్షేత్ర రక్షణ ప్రతినిధి తుమ్మా ఓంకార్.. కోర్టులో పిల్ వేశారు. సెట్ బ్యాక్ వదల కుండా అదనపు అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. వాదనలు విన్న హైకోర్టు నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశిస్తూ, విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

## సీఐడీ విచారణకు యశస్వి

గుంటూరు: టీడీపీ ఎన్ఆర్ఐ కార్యకర్త బొద్దులూరి యశస్వి(యష్) బుధవారం గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీడీపీ ఎన్ఆర్ఐ కార్యకర్త బొద్దులూరి యశస్వి(యష్) విచారణ దృష్ట్యా తెలుగు యువత కార్యకర్తలు సీఐడీ కార్యాలయం వద్దకు భారీగా చేరుకున్నారు.విచారణ పేరుతో యశస్విని వేధిస్తున్నారని ఆందోళనకు దిగారు. కనీసం భోజనం ఇచ్చేందుకూ అనుమతించడం లేదని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో.. అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆందోళనకారులను పోలీసులు హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు యష్‌పై సీఐడీ కేసు నమోదుచేసిన విషయం తెలిసిందే. వృత్తి రీత్యా యష్ అమెరికాలో ఉంటున్నారు. గతేడాది డిసెంబర్ 23న తల్లి ఆరోగ్యం బాగాలేదని ఇండియా రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో సీఐడీ అధికారులు అరెస్టు చేసి గుంటూరుకు తరలించారు. నాలుగు గంటల తర్వాత 41ఏ నోటీసు ఇచ్చి విడిచిపెట్టారు. జనవరి 11న తిరుపతిలో సీఐడీ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. తాజాగా బుధవారం మరోసారి గుంటూరు సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు.

---

# రాజ్యసభ ఎన్నికలపై జగన్‌లో భయం: గంటా

**అందుకే నా రాజీనామా ఆమోదం / న్యాయపోరాటానికి సిద్ధం**



విశాఖపట్నం: తన రాజీనామాను స్పీకర్ ఆమోదించడంపై న్యాయపోరాటం చేస్తామని గంటా శ్రీనివాసరావు చెప్పారు. రాజీనామాను ఆమోదించి జగన్ రాజకీయంగా పాతాళానికి పడిపోయారన్నారు. టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామాను స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమోదించడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చకు దారి తీసింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ 2021, ఫిబ్రవరి 6న ఎమ్మెల్యే పదవికి గంటా రాజీనామా చేయగా ఎట్టకేలకు స్పీకర్ కార్యాలయం నుంచి మంగళవారం ఆమోదం లభించింది. ఈ విషయంపై గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను అడగకుండానే..కుట్ర కోణంతో రాజీనామాను ఆమోదించారని ఫైర్ అయ్యారు. రాజ్యసభ ఎన్నికల గురించి జగన్ ఎంత భయపడుతున్నారో తన రాజీనామా ఆమోదంతో అర్థమవుతోందని గంటా ఎద్దేవా చేశారు. రాజ్యసభ సీట్ల భయం జగన్‌లో కనిపిస్తోందని... వైసీపీ అభ్యర్థులకు వ్యతిరేకంగా 50మంది ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఓటు వేస్తారనే భయంలో జగన్ ఉన్నారని చెప్పారు. గత ఏడాది జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిలిన ఎదురుదెబ్బ జగన్‌ను వెంటాడుతోందన్నారు. అప్పట్లో అవసరమైన ఎమ్మెల్యే ల సంఖ్యాబలం లేకపోయినా టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ ఎమ్మెల్సీగా గెలవటం జగన్‌కు షాక్‌లా తగిలిందన్నారు. దాంతో ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల ముందు తన రాజీనామా ఆమోదించారన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో తనఓటు హక్కును వినియోగించుకునేందుకు తనకున్న అవకాశాలపై న్యాయ నిపుణుల సలహాలను తీసుకుంటా నని చెప్పారు.

పవిత్రమైన ఆశయం కోసం 2021 ఫిబ్రవరి 12న ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానన్నారు. స్వయంగా స్పీకర్‌ను కలసి రాజీనామా లేఖను సమర్పించానని.. వ్యక్తిగతంగా కలిసి మాట్లాడినట్లు తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినట్లు చెప్పారు. రాజీనామా తరువాత స్పీకర్‌ను ఎన్నిసార్లు కలిసినా రాజీనామాను ఆమోదించలేదన్నారు. రాజీనామా లేఖను కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచారని... ఇప్పుడు కుట్రకోణంతో ఆమోదించారని మండిపడ్డారు.తనను అడగకుండా రాజీనామాను ఆమోదించారన్నారు. తాముచేసిన పోరాటానికి అప్పటి ఉత్తరాంధ్ర వైసీపీఇంచార్జి విజయసాయి రెడ్డి, వైసీపీ నాయకులు మద్దతు తెలిపి పోరాటంచేసి ఉంటే కేంద్రం స్టీల్ ప్లాంట్‌పై ఆలోచన చేసేదేమో అని చెప్పుకొచ్చారు.

### కేంద్రం వద్ద మెడలు వంచుతున్న జగన్

స్టీల్ ప్లాంట్ ఉద్యమం వైపు సీఎం జగన్ కన్నెత్తి చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ విశాఖ పర్యటనకు అనేక సార్లు వచ్చినప్పటికీ దీక్షా శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలపలేదన్నారు. సీఎం జగన్ కేంద్రం వద్ద మెడలు వంచుతున్నారని... మోదీకి మసాజ్ చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తన కేసుల కోసం కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో తన రాజీనామాను నిబంధనలకు విరుద్ధంగా ఆమోదించారన్నారు. తాను చేసిన రాజీనామాకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

### కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ముందా?

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మెల్యే పదవులు కాదు స్టీల్ ప్లాంట్ కోసం ఏ త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో సీఎం జగన్‌కు కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు. పార్లమెంట్ సమావేశాలలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శించగలరా? అని నిలదీశారు. వైసీపీని అనేక మంది వీడుతున్నారని... త్వరలో జరుగుతున్న ఎన్నికలలో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగులు, నిర్వాసితులతో మాట్లాడి స్టీల్ ప్లాంట్ పోరాటం, భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని గంటా శ్రీనివాసరావు వెల్లడించారు.

చైతన్యరథం

# అలుపెరుగని పోరు

1500 రోజులుగా అమరావతిలో సాగుతున్నదదే. ప్రజా రాజధాని అమరావతి విధ్వంసానికి శ్రీకారం చుట్టి జనవరి 25నాటికి -1500 రోజులు. అమరావతిలో రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూములిచ్చిన రైతుల వెర్రిగొంతుక విప్పుకుని -1500 రోజులు. భూమినీ, భుక్తినీ వదులుకుని రాజధానిపై భక్తితో వేల ఎకరాలు వదులుకున్న రైతుల మనోభావాలను రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతీసి -1500 రోజులు. రాజధాని పరిరక్షణ సమితి పోరాట పటిమకు -1500 రోజులు.

అమరావతి రాజధాని కోసం -పోటెత్తిన రైతు డొక్కలో తన్నారు. అడ్డొచ్చిన రైతు భార్య బట్టలూడదీశారు. పోరుబాట పట్టిన ముసలీ ముతకా, పిల్లా పీచును నడ్డి విరగ్గొట్టి నడిరోడ్డుకు ఈడ్చేశారు. ఉద్యమాన్ని అణగదొక్కేందుకు, రైతు గొంతు నొక్కేందుకు జగన్ సర్కారు అమలుచేయని దాష్టీకం లేదు. అయినా -రాజధాని కోసం రైతు పోరు ఆగలేదు. పాదయాత్రను అడ్డుకుంటే -ప్రాణాలు అడ్డేశారు. 144 సెక్షన్, పోలీసు చట్టంలో సెక్షన్ 30వంటివి ప్రయోగిస్తే -ఊపిరి వదిలారు తప్ప ఉద్యమాన్ని ఆపలేదు. సర్కారూ తగ్గలేదు. ఉద్యమాన్ని నీరుగార్చడానికి -పోలీస్ చర్యకు దిగింది. గ్రామాల్ని గుప్పిట్లో పెట్టకుంది. లాఠీలను ప్రయోగించింది. హింసాకాండను ప్రేరేపించింది. విభేదాలు సృష్టించింది. అయినా -మహిళలు, రైతులు ముందు వరుసలో ఉన్నారే తప్ప వెనకడుగు వేయలేదు.

ప్రజా రాజధానిపై పగబట్టిన ప్రభుత్వం ఉద్యమ గళాలను అణిచేయడానికి చేయని ప్రయత్నమంటూ లేదు. మహిళలు స్నానం చేసే సమయంలో డ్రోన్ కెమేరాలు తిప్పారు. అడ్డుకున్న 40మందిపై కేసులు బనాయించి 20 రోజులు పాటు జైళ్లలో మగ్గపెట్టారు. నాలుగేళ్ల ఉద్యమ క్రమంలో 2000 మందిపై కేసులు బనాయించారు. మరోవైపు అమరావతిపై బెంగతో ఇప్పటివరకు 275 మంది రైతులు గుండెపగిలి చనిపోయారు.

ఇంత జరిగినా -అమరావతి ఉద్యమాన్ని నడిపించడం ధీరత్వానికి నిదర్శనంగా భావించారే తప్ప.. పోరుబాటను వదల్లేదు. మరోపక్క న్యాయ దేవతని నమ్ముకున్న రైతులు హైకోర్టు, సుప్రీం కోర్టులకు వెళ్లి వరుస విజయాలు సాధించారు. అయినా సీఎం జగన్‌కు కనువిప్పు కలగలేదు. రాజధాని పరిరక్షణ సమితి కూడా పోరుబాటను వీడలేదు.

## మడమ తిప్పిన వైసీపీ

రాష్ట్రానికి మూడు రాజధానుల డ్రామాతో -2019 డిసెంబర్ 17న జగన్ రెడ్డి అమరావతి రాజధానికి మరణ శాసనం రాశాడు. దాంతో -ప్రజా రాజధానికి ప్రాణప్రదమైన భూముల్నే రాసిచ్చిన రైతులు భగ్గుమన్నారు. రైతులతో పాటు, రాష్ట్ర భవితనూ బలిపీఠం మీదకు నెట్టారంటూ పోరుబాట పట్టారు. చంద్రబాబు కలల రూపమైన రాజధాని అమరావతికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు రావడాన్ని భరించలేని వైసీపీ సర్కారు -అమరావతిపై కక్షగట్టింది. అంతకుముందు -తెలుగుదేశం హయాంలో అమరావతిని రాజధానిగా అంగీకరిస్తూ చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని సమర్థించిన వైసీపీ.. తరువాత అధికారంలోకి రాగానే మాట మార్చింది. మడమ తిప్పింది. మొత్తంగా రాజధాని విధ్వంసానికే శ్రీకారం చుట్టింది. అమరావతి ముంపు ప్రాంతమని, అనువుగాని నేలవల్ల అధిక వ్యయమవుతుందని కొత్తరాగం అందుకుంది. అప్పటికే మొదలైన మహా నిర్మాణంలో -ఇన్‌సైడర్ ట్రేడింగ్ అవినీతి జరిగిందంటూ విమర్శల పాటెత్తుకుంది. అమరావతి శ్మశానం, ఎడారి అంటూ అబద్ధాలు, అర్ధసత్యాలు, అభాండాలు, రాజకీయ నాటకాలతో.. నవ్యాంధ్రకు నిర్మితమవుతున్న రాజధాని నిర్మాణాన్ని నామరూపాల్లేకుండా చేసింది.





### వెన్నుచూపని పోరాటం

రాజధాని అమరావతి నిర్మాణానికి 29 గ్రామాల పరిధిలోని 34,322 ఎకరాల భూములను 29,881 మంది రైతులు భూసమీకరణగా ఇచ్చారు. వీరిలో చిన్న, సన్నకారు రైతులే ఎక్కువ, ఎకరంలోపు భూమి ఉన్నవారు 20వేల మంది, 5 ఎకరాలలోపు వారు 8,500 మంది. భూములిచ్చిన రైతులంతా తమ బతుకులు బాగుపడతాయన్న ఆశతో ఇంకా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.





## ఉద్యమ ఘట్టాలు :

- 2019 డిశెంబరు 17న సీఎం జగన్ అసెంబ్లీలో మూడు రాజధానులను ప్రకటించారు. అదే రోజున తుళ్లూరులో రైతులు ఆందోళనకు దిగారు.
- డిశెంబర్ 19న అమరావతిలో రైతులు బంద్ పాటించారు. ప్రభుత్వం వెంటనే 30 యాక్ట్, 144 సెక్షన్ అమలు చేసింది. వందల మంది పోలీసులు రాజధాని గ్రామాల్లో కవాతు నిర్వహించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు.
- డిశెంబరు 31న తమను కారుణ్య మరణాలకు అనుమతించాని రాజధాని రైతులు రాష్ట్రపతికి లేఖలు రాసి.. ఉద్యమాన్ని కొత్తమలుపు తిప్పారు.
- 2020 జనవరి 3న అమరావతి మహిళా రైతులపై పోలీసులు దాడి. నిరసనగా రాజధాని గ్రామాలు బంద్.
- జనవరి 9న విపక్ష నేత చంద్రబాబు తలపెట్టిన బస్సుయాత్రను విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. చంద్రబాబు అక్కడే బైటాయించి నిరసన తెలిపారు.
- జనవరి 10న దుర్గమ్మకు ముడుపులు చెల్లించుకునేందుకు వెళుతున్న మహిళలపై పోలీసులు దాడి. అప్పటి గుంటూరు ఎస్పీ విజయరావు సైతం లాఠీ పట్టి కొట్టి, మహిళల జుట్టు పట్టుకులాగడం, ఇనుప కంచెను మహిళలపై వేసి ఒళ్లు చీరుకుపోయేలా చేయడం వంటి దుర్మార్గపు పనులకు పోలీసులు పాల్పడ్డారు. పోలీసుల అనైతిక చర్యలపై హైకోర్టు జనవరి 13న సుమోటోగా కేసు నమోదు చేసింది.
- 2020 మార్చి 20న కరోనా కారణంగా దేశం మొత్తం లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయింది. అలాంటి సమయంలోనూ ఇళ్లలోనే నిరసన దీక్షలు కొనసాగించారు.
- 2021 జూలై 4న ఉద్యమం 200 రోజులకు చేరుకుంది. 200 నగరాల నుంచి ఎన్‌ఆర్‌ఐలు కొవ్వొత్తుల ప్రదర్శన చేసి ఉద్యమానికి మద్దతు తెలిపారు.
- అక్టోబరు 12 నాటికి ఉద్యమం 300 రోజులకు చేరింది. రాజధాని పోరులో ప్రాణాలు కోల్పోయిన రైతులకు నివాళిగా తుళ్లూరులో 'ఆత్మబలిదాన యాత్ర' పేరిట భారీ ప్రదర్శన నిర్వహించారు. ఉద్యమంలో అప్పటి వరకు ప్రాణాలు కోల్పోయిన 92మంది రైతులు, రైతు కూలీల చిత్రాలు ఉంచిన పాడెలను మోస్తూ పాదయాత్ర నిర్వహించారు. అప్పటి మంత్రులు ధర్మాన కృష్ణదాస్, కొడాలి నాని, బొత్స సత్యనారాయణ, అప్పలరాజు వ్యాఖ్యల్ని నిరసిస్తూ మంత్రుల వేషధారులకు ఉరి బిగిస్తూ నిరసన ప్రకటించారు.
- 2021 జనవరి 20 నాటికి ఉద్యమం 500 రోజులు మైలురాయి చేరింది. పలు పార్టీలు, జేఏసీ నేతలు ప్రధాని మోదీకి లేఖలు రాశారు.
- 2021 ఆగస్టు8 నాటికి ఉద్యమం 600 రోజులకు చేరింది. ఈ సమయానికి మరణించిన రైతులు, కూలీలు సంఖ్య 170కి చేరింది.
- నవంబరు 16న అమరావతి ఉద్యమం 700వ రోజులకు చేరుకుంది. ఈ సమయంలోనే ప్రభుత్వం మూడు రాజధానుల చట్టాన్ని వెనక్కి తీసుకున్నట్లు హైకోర్టు తెలిపింది. ఇది అమరావతి ఉద్యమ నైతిక విజయంగా ఉద్యమకారులు పేర్కొన్నారు.
- 2020 జనవరి 7న చినకాకాని వద్ద జాతీయ రహదారిని అన్నదాతలు నిర్బంధించడంతో వైసీపీ ప్రభుత్వం భంగు తిని ఉద్యమాన్ని అణచివేసేందుకు మరింత అరాచకాలకు ఒడికట్టింది.
- 2020 జనవరి 10న విజయవాడ కనకదుర్గమ్మకు పొంగళ్లు సమర్పించి రైతుల బాధలను తెలిపేందుకు వెళ్లిన మహిళలపై పోలీసులు లాఠీఛార్జీ చేసి అతి నీచానికి పాల్పడ్డారు. మందడంలో దీక్ష వేస్తున్న మహిళలపై లాఠీలతో విరుచుకుపడ్డారు. ఒక గర్భిణీని కసాయి పోలీసు దారుణంగా తన్నడంతో ఆమె తీవ్రంగా గాయపడింది.
- ఏపీ రాజధాని అమరావతేనని కేంద్రం ఇప్పటికే పలు సందర్భాల్లో స్పష్టం చేసినా... జగన్ ప్రభుత్వం కుట్రలు మానలేదు. పైగా పదోతరగతి పాఠ్యపుస్తకాల్లో అమరావతిపై ఉన్న పాఠ్యాంశాన్ని తొలగించింది.





# వినాశకాలే విపరీతబుద్ధి.!

- జగన్.. 'మిషన్ ప్రలోభ్' బట్టబయలు..
- న్యాయవ్యవస్థ ప్రతిష్టను దిగజార్చే కుట్ర
- టీటీడీ ఈవో ధర్మారెడ్డి, వేమిరెడ్డి పాత్రధారులు
- వెంకన్న దేవస్థానానికి పెద్ద అప్రతిష్ట
- ఈవోను తక్షణం తప్పించండి
- సీబీఐ విచారణకు భక్తుల డిమాండ్

"ఎవడికైనా పోగాలం దాపురించినప్పుడు బుద్ధి గడ్డితింటుంది. అన్యాయం - న్యాయంలాగే తోస్తుంది. అదే మనస్సులో స్థిరంగా నిలిచిపోతుంది"...-మహాభారతంలోని విదుర నీతిలో వ్యాసుడి మాటలివి. ఆంధ్ర సీఎం జగన్‌రెడ్డి ఇప్పుడు ఇదే స్థితిలో ఉన్నట్టున్నాడు. వినాశకాలం దాపురించి వివిధ కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న జగన్, వాటినుంచి తప్పించుకోడానికి న్యాయవ్యవస్థనే ప్రలోభపెట్టే ప్రయత్నాలకు కుట్ర చేశాడు. పలుకుబడి, పరపతిని ఎరవేసి - న్యాయవ్యవస్థను తనదారికి తెచ్చుకోవడం కోసం - జగన్ ఎంచుకున్న ఏకైక మార్గం మిషన్ ప్రలోభ్. దీన్ని ప్రయోగించటానికి జగన్‌రెడ్డి ఎంచుకున్న అనుచర సాధనాలే - ధర్మారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి. ఎప్పుడు, ఎక్కడ, ఎవరిని, ఎలా 'ఫీల్డ్'లోకి దించాలో విజనున్న జగన్ - అలాంటి వాళ్లకు అంతకుముందే ఏదోక పదవి కట్టబెడతాడు. ఆ కోవలోనే-ధర్మారెడ్డిని తిరుమల కొండెక్కించాడు. అర్హత లేకున్నా సీనియర్ ఐఏఎస్ అధికారి స్థానాన్ని కట్టబెట్టాడు. ఎంతటివారైనా -కొండకొస్తే ధర్మారెడ్డిని అనివార్యంగా కలవాల్సిన స్థానమిచ్చాడు. ప్రలోభాలకు గురి చేయాల్సిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం -ధర్మారెడ్డి పని. తరువాత మిషన్ ప్రలోభ్‌ను సమర్థంగా పూర్తి చేసే కీలక బాధ్యత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలాంటి వారిది. మాట కలిపేందుకు ధర్మారెడ్డి, మాటున కాన్కలిచ్చేందుకు వేమిరెడ్డి. తనను తాను రక్షించుకోడానికి.. ఇదీ ఇప్పటివరకూ అప్రతిహతంగా సాగిపోయిన సీఎం జగన్ స్కీం.

వినాశకాలం దాపురించినపుడు -గతం కూడా గుదిబండై నెత్తిన పడుతుంది. ఇప్పుడు జగన్ విషయంలో అదే జరిగిందా? అనిపిస్తుంది. 2021లో ఒక జడ్జికి రెండు కోట్లు విలువ చేసే రిస్ట్‌వాచ్‌ని గిఫ్ట్‌రూపంలో ఆఫర్ చేసిన వ్యవహారం బహిర్గతమవ్వటంతో.. జగన్ అసలు స్వరూపం కళ్లకు కట్టినట్టైంది. కేసులనుంచి తప్పించుకోడానికి న్యాయమూర్తులను ప్రలోభాలకు గురిచేస్తున్న జగన్‌రెడ్డి ముఠా వ్యవహారం -వైసీపీ రాజకీయ చాపకిందకు నీళ్లు తెచ్చేదిగా మారింది. జగన్‌రెడ్డి ఏం ఆశించి తన బినామీలైన టీటీడీ ఈవో ధర్మారెడ్డి, ఎంపీ వేమిరెడ్డిలతో రూ.2 కోట్ల విలువైన వజ్రాల వాచ్‌ను ఏపీ హైకోర్టులో కీలక న్యాయమూర్తికి ఆఫర్ చేశాడన్న నిజం.. నిలకడగానైనా బయటపడకమానదు.

అయితే - న్యాయ వ్యవస్థపై అచెంచల విశ్వాసమున్న న్యాయమూర్తి.. గిఫ్ట్‌ను విసిరికొట్టడంతో జగన్ ముఠా పన్నాగం పారలేదని, సదరు జడ్జి అప్పుడే సుప్రీంకోర్టుకు ఆ విషయం తెలియజేశారన్న వార్తలు దుమారాన్నే రేపుతున్నాయి. అక్రమాస్తుల కేసులో శిక్ష తప్పదని భావించిన జగన్‌రెడ్డి.. న్యాయవ్యవస్థనూ మేనేజ్ చేయడానికి కుట్ర చేశారన్నది ఈ ఘటనతో స్పష్టమైనట్టే. అన్ని వ్యవస్థలనూ మొదటి నుంచీ మేనేజ్ చేస్తున్న జగన్ రెడ్డి... చివరకు న్యాయవ్యవస్థనూ వదిలిపెట్ట లేదన్న విమర్శలు పదునెక్కుతున్నాయి. గతంలో జగన్ మిత్రుడు గాలి జనార్దన్ రెడ్డి.. సీబీఐ కోర్టు జడ్జికి లంచమిస్తూ పట్టుపడి అప్రతిష్ట పాలైన సంఘటన ఇక్కడ ప్రస్తావనార్హం.



**వామ్మో 'ధర్మా'రెడ్డీ...!**

న్యాయ వ్యవస్థను ప్రలోభపెట్టే అపవిత్ర కార్యక్రమంలో అధర్మ పాత్ర పోషించాడన్న వార్తల నేపథ్యంలో.. టీటీడీ ఈవో ధర్మారెడ్డిపై వెంకన్న భక్తులు భగ్గుమంటున్నారు. తిరుమల పవిత్రత కాపాడాలంటే, ఈవో ధర్మారెడ్డిని తక్షణం డిస్మిస్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలన్న డిమాండ్లూ లేకపోలేదు.

నిజానికి -ధర్మారెడ్డి అక్రమాల చిట్టా తక్కువేం కాదు. టీటీడీలో జరిగిన డాలర్ల కుంభకోణంలో ఆయన పాత్ర తక్కువేం కాదు. ధర్మారెడ్డి దెబ్బకు పీఏ ఆత్మహత్యకు పాల్పడటం వరకూ వెళ్లిన విషయం చిన్నది చేసి చూడలేం. అలాగే -ఢిల్లీ కంటోన్మెంట్‌లో డిఫెన్స్ సీఈవోగా ఉన్నప్పుడు ఆయనపై క్రిమినల్ కేసు నమోదైంది. ధర్మారెడ్డి అవినీతిపై 14 సెక్షన్ల కింద ఢిల్లీలో కేసులున్నాయి. ఈ అక్రమాలను దాచిపెట్టి -దొంగ దారిలో ధర్మారెడ్డి టీటీడీ ఈవో అయ్యాడు. కాదు, అవినీతిపరుడుని జగన్ అందలం ఎక్కించాడు తన అవసరాల కోసం.

ఇదిలావుంటే -వివేకా హత్య కేసుతో ధర్మారెడ్డికి సంబంధం లేదనలేం. కేసును తప్పుదోవ పట్టించేందుకు కుట్ర పన్నారనడానికి.. వివేకా కుమార్తె సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలమే నిదర్శనం. కేంద్ర హోంశాఖ కార్యదర్శితో సునీతకు ధర్మారెడ్డి మీటింగ్ ఏర్పాటు చేయడం వెనుకా కుట్ర కారణమే. కలియుగ వైకుంఠమైన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి చేసే తప్పుడు పనులకు బ్రోకరింగ్ చేస్తూ ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్న ధర్మారెడ్డి అసలు స్వరూపం.. జడ్జి ప్రలోభఘట్టంతో మరోసారి బట్టబయలైంది. ఇక -తిరుమల కొండను జగన్‌రెడ్డి తన అవినీతి, అక్రమాలు, స్వప్రయోజనాలు, లాబీయింగ్‌లకు వేదిక చేశారని, అందుకు పాత్రధారులుగా జగన్ బంధువులైన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు ఉన్నారన్న విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

## బాబు సభకు భారీ ఏర్పాట్లు



నెల్లూరు, చైతన్య రథం: తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు చంద్రబాబు నిర్వహిస్తున్న రా కదలిరా సభలు విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. 28న నెల్లూరులో నిర్వహించనున్న సభను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు పార్టీ నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నెల్లూరులోని ఎస్‌విజియస్ గ్రౌండ్‌లో "రా... కదలి రా" సభ జరగనుంది. సభా ఏర్పాట్లలో భాగంగా బుధవారం జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆయన వెంట మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు ఉన్నారు. కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, చెంచల బాబు యాదవ్, తాళ్లపాక అనురాధ, రాష్ట్ర కార్యదర్శులు జెన్నీ రమణయ్య, బొమ్మి సురేంద్ర, పమిడి రవికుమార్ చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాజా నాయుడు, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తదితరులు నాయకుల వెంట ఉన్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు బుధవారం కర్నూలు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలకు "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ" పథకాలను ప్రజల్లోకి ఏవిధంగా తీసుకెళ్లాలో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ శిక్షణ ఇచ్చారు.

## చరిత్రలోనే నిలిచిన అమరావతి ఉద్యమం

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి: రాజధాని కోసం అమరావతిలో రైతులు చేస్తున్న పోరాటం 1500 రోజులకు చేరి చరిత్రలో నిలిచిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. రైతులు, మహిళలు ఒకే రాజధాని అమరావతి కోసం చేస్తున్న పోరాటం చరిత్రలో నిలిచిందన్నారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమరావతి రాజధాని కోసం జగన్ ప్రభుత్వానికి ఎదురొడ్డి పోరాడిన రైతులకు, ప్రజలు అభినందనలు తెలుపుతున్నారన్నారు. పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఉద్యమాన్ని అణిచివేయాలని చూసినా, మహిళలను చితకబాదినా ఉద్యమమే ఊపిరిగా ప్రభుత్వంపై పోరాడిన వీర మహిళలను ప్రజలు అభినందిస్తున్నారన్నారు. అమరావతి ఉద్యమంలో పలుమార్లు పోలీసుల కర్కశత్వాన్ని ఎదుర్కొన్నప్పటికీ అమరావతి మహిళలు వెన్ను చూపించకుండా పోరాడారన్నారు. ఐదుకోట్ల ఆంధ్రులకు రాజధాని కోసం అమరావతి రైతులు పోరాడారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని పోరాటం చేసిన అమరావతి మహిళలకు రమేష్ అభినందనలు తెలిపారు. జగన్ పాలల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సొంత చెల్లెలికి న్యాయం చేయలేని వాడు ప్రజలకు ఏమి న్యాయం చేస్తాడని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని జగన్ చెల్లెలే చెబుతోందన్నారు. జగన్‌ను ఎప్పుడు ఇంటికి పంపిద్దామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కోడి కత్తి శ్రీనుకు న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. గుంటూరులో సీఐడీ కార్యాలయం వద్ద తెలుగు యువత కార్యకర్తలను పోలీసులు బెదిరించడాన్ని రమేష్ తీవ్రంగా ఖండించారు, ఎస్సీ, ఎస్టీ కేసులు పెడతామని పోలీసులు బెదిరించడం దుర్మార్గం అన్నారు.

## జనసేనకు గాజుగ్లాసు గుర్తు ఖరారు

### ఈ-మెయిల్ ద్వారా జనసేనకు తెలియజేసిన ఈసీ



జనసేన పార్టీ ఎన్నికల గుర్తుగా మరుసారి గాజును గ్లాసును ఎలక్షన్ కమిషన్ కేటాయించింది. ఈ మేరకు ఈ-మెయిల్ ద్వారా పార్టీకి సమాచారం ఇచ్చింది. ఈసీ ఉత్తర్వుల ప్రతులను జనసేన లీగల్ సెల్ చైర్మన్ ఇ.సాంబశివ ప్రతాప్ మంగళగిరి కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు అందజేశారు. గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన పవన్..ఈసీ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. గత సార్వత్రిక ఎన్నికలతో పాటూ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేసిన విషయం తెలిసిందే.

# అభినవ తుగ్లక్.. జగన్ రెడ్డి!

సాంస్కృతిక వారసత్వానికి, ఆంధ్రుల అస్థిత్వానికి అమరావతి ప్రతీకగా నిలిచింది. అలాంటి చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతం జగన్ రెడ్డి రాజకీయ వికృత క్రీడకు బలైపోయింది. అమరావతి గుండెలపై నిప్పుల కుంపటి పెట్టి జగన్ రెడ్డి నిత్యం ఆజ్యం పోస్తూనే ఉన్నారు. దేవతలు పాలించిన అమరావతిలో రాక్షస సంహారం జరగాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. రాజధాని అమరావతిలోనే ఉండాలని రైతులు, మహిళలు ఉద్యమాన్ని ప్రారంభించి 1500 రోజులు పూర్తైంది. రైతులు ఉదారంగా ఇచ్చిన 34వేల ఎకరాల్లో నిర్మితమైన శాసనసభలోనే 2019 డిసెంబర్ 17వ తేదీన మూడు రాజధానులు ప్రకటించి జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆశలను సజీవ సమాధి చేశారు. ఇప్పటివరకు 275 మందికి పైగా ఆ ప్రాంత రైతులు మరణించారు. రాజధాని రైతులను, మహిళలను అనేక రూపాల్లో వేధింపులకు గురిచేశారు. అయినా మొక్కవోని ధైర్యంతో వెన్నుచూపకుండా రాష్ట్ర భవిత కోసం, తమ న్యాయమైన హక్కుల సాధన కోసం నినదిస్తున్నారు.. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. స్వాతంత్ర్య సంగ్రామం తర్వాత సుదీర్ఘకాలం కొనసాగిన పోరాటంగా ఉద్యమాల చరిత్రలో నిలిచిపోతుంది.

అభివృద్ధి, పాలనపై జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ దృష్టి పెట్టలేదు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మూడు రాజధానులు అంటూ వివాదం సృష్టించారు. మూడు ప్రాంతాల అభివృద్ధి ముసుగులో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారు. అమరావతి రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏనాడూ చొరవ చూపలేదు. పైగా అమరావతి ముంపు ప్రాంతం, స్మశానం, ఎడారి అని హేళన చేశారు. కేవలం అక్కడ ఉన్నవి గ్రాఫిక్స్ అని, ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగిందని, భ్రమరావతి అంటూ అనేక రకాలుగా చిత్రీకరించారు. పైగా కుల చట్రంలో బిగించే ప్రయత్నం చేశారు. రైతులు ఉద్యమాన్ని కట్టడి చేసేందుకు 144 సెక్షన్, పోలీస్ చట్టం 30 లాంటివి పెట్టి వారిని స్వేచ్ఛగా తిరగనీయకుండా నిర్బంధాలకు గురిచేశారు. వారి పాదయాత్రలకు సైతం అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. రైతులకు, భూమికి ఉన్న బంధం విడదీయరానిది. భూమిని నమ్ముకున్న రైతుల జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాల్లా బతుకుతున్నారు. వారి జీవించే హక్కును కాలరాశారు. అయినా మొక్కవోని ధైర్యంతో విజ్ఞతను, వివేకాన్ని ప్రదర్శించారు. ఒకవైపు ప్రభుత్వ దమనకాండపై పోరాడుతూ.. మరోవైపు రెచ్చగొట్టే పోటీ ఉద్యమాలను నిలువరించారు. తాజాగా భూసేకరణ ప్రాంతాల్లో కేటాయించిన ప్లాట్లను మార్చి వేరే చోట ఇచ్చేందుకు సీఆర్డీయే రంగం సిద్ధం చేసింది. తద్వారా అమరావతి మాస్టర్ ప్లాన్ ను విచ్ఛిన్నం చేసే కుట్రకు జగన్ సర్కార్ తెరతీసింది.



మన్నవ సుబ్బారావు

'13 జిల్లాల చిన్న రాష్ట్రం కాబట్టి ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం ఇష్టంలేక అమరావతి ప్రాంతంలో రాజధాని పెట్టడాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. రాజధాని నిర్మాణానికి కనీసం 30వేల ఎకరాలు కావాలని అసెంబ్లీ సాక్షిగా ఆనాటి ప్రతిపక్ష నేతగా జగన్ రెడ్డి చెప్పిన మాటలు'. అమరావతే రాజధాని అని అధికార, ప్రతిపక్షాలు శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి. వారి మాటలు విశ్వసించి రైతులు ఉదారంగా తమ భూములు ఇచ్చారు. సీడ్ యాక్సిస్ రోడ్లతో పాటు 34 రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.15వేల కోట్ల అభివృద్ధి పనులు జరిగాయి. మరో రూ.30వేల కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. చట్ట సభ్యులు, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ఉన్నతాధికారుల గృహసముదాయాలు 70శాతం పూర్తయ్యాయి. రాజధాని ప్రాంతంలో 10 ప్రధానమైన రహదారులను పర్యవేక్షిస్తున్న లీ అసోసియేట్ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం తరిమివేసింది.

అమరావతి రాజధానిని కడతామని నమ్మబలికి బ్యాంకుల నుంచి ప్రభుత్వం రూ.3 వేల కోట్ల అప్పు తెచ్చింది. ఆ అప్పులకు వడ్డీలు కూడా కట్టలేదు. సీఆర్డీయేను సైతం రుణాల ఊబిలోకి నెట్టారు. హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.2,060 కోట్లు అప్పు తీసుకున్నారు. 2019 నుంచి పనులు నిలిచిపోయాయి. అప్పటికి ఈ ప్రాజెక్టు కోసం రూ.1,300 కోట్లు ఖర్చు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.500 కోట్లు కట్టకపోగా లోన్ తాలుకా ఉన్న రూ.500 కోట్లు దిగమింగారు. సంపద సృష్టించడం చేతగాక.. ఉన్న ఆర్థిక వనరులన్నింటిని ధ్వంసం చేశారు. రాజధానిలో ఉన్న ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన ధ్వంసరచన.. రోడ్లు, మట్టి, కంకర తవ్వి అమ్మడంతో ముగించారు. ఆర్-5 జోన్ పేరుతో ప్రత్యేక జోన్ ఏర్పాటుచేసి రాజధాని ప్రాంతంతో సంబంధం లేని 50 వేల మందికి పట్టాలు పంచారు. కానీ వాటిని న్యాయస్థానాలు నిలిపివేశాయి.

ప్రపంచంలోనే ఆరు అద్భుత భవిష్యత్ నగరాల జాబితాలో అమరావతికి చోటుదక్కింది. రాబోయే 50 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉండబోతుందో అనేదానికి అమరావతి అద్దం పడుతుందని ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ అనే పత్రిక ప్రచురించింది. న్యూయార్క్ కేంద్రంగా కొన్ని దశాబ్దాల నుంచి ఈ పత్రిక నడుస్తోంది. సిక్స్ మోస్ట్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ బీయింగ్ బిల్ట్ అరౌండ్ ది వరల్డ్ శీర్షికతో ఆ మ్యాగజైన్ నగరాల నమూనాలతో సహా వెల్లడించింది. అమరావతిలో నిర్మించిన అనేక భవనాలు వదిలేసి వెళ్తామని చెప్పడం చూస్తే హృదయం ద్రవిస్తోందని హైకోర్టు జడ్జి రాకేష్ కుమార్ చేసిన వ్యాఖ్యలు గుర్తుకువస్తున్నాయి. అమరావతిని తరలిస్తామని చెప్పడం ప్రభుత్వ మతిలేని చర్యగాక మరేమిటని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఆరు దశాబ్దాల తర్వాత ఒక అద్భుతమైన గ్రీన్ ఫీల్డ్ రాజధాని ఏర్పడే అవకాశాలను కాలరాస్తూ మూడు రాజధానులంటూ జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పిచ్చి తుగ్లక్ చర్యగా ప్రముఖ జర్నలిస్ట్ శేఖర్ గుప్తా అభివర్ణించారు. రాజధాని అమరావతిని నిలిపివేయడం జాతీయ విషాదమని ఆయన వ్యాఖ్యానించారు.

విశాఖపై కపట ప్రేమ చూపిస్తున్నారు. ఉత్తరాంధ్రలో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు అన్నింటికీ కలిపి ఖర్చుపెట్టిన దానికంటే.. రుషికొండపై ముఖ్యమంత్రి కోసం నిర్మించిన విలాసమైన భవనానికి ఎక్కువ ఖర్చు చేశారు. ఓ వైపు విశాఖలో పరిశ్రమల కోసం పారిశ్రామిక సదస్సులు పెడుతూ.. మరోవైపు ఉన్న పరిశ్రమలను తన్ని తరిమేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములన్ని జగన్ అండ్ కో కబ్జా చేయగా.. మిగిలిన ప్రభుత్వ ఆస్తులు తనఖా పెట్టి రూ.25వేల కోట్లు అప్పు తెచ్చారు. ఇక కబ్జా చేయడానికి, అమ్మడానికి, తాకట్టుపెట్టడానికి అక్కడ మిగిలిందేమీ లేదు. ఉత్తరాంధ్ర వాసులు ఎవరూ రాజధాని కావాలని కోరుకోవడం లేదు. ఇప్పటికే విశాఖలో రూ.40వేల కోట్ల విలువైన భూములను కబ్జా చేశారు. స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్టు అదానీకి ధారాదత్తం చేయాలని చూస్తున్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని అటకెక్కించారు. రైల్వే జోన్ ను నిర్లక్ష్యం చేశారు, గిరిజన యూనివర్సిటీ ఊసే లేదు. వాటికోసం ఎలాంటి ప్రయత్నం చేయకపోగా... ఇప్పుడు రాజధాని అంటూ ఆ ప్రాంత ప్రజలను మభ్యపెడుతున్నారు. ఎవరికి తోచినట్లు వారు రాజధానిని మార్చుకుంటూ పోతే రాష్ట్ర పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రజల ఆశలను, ఆనందాన్ని ఆవిరి చేశారు. జగన్ రెడ్డి పాలన ఒక పీడకలలా, చీకటి అధ్యాయంలా మిగిలిపోనుంది. ప్రజలిచ్చిన అవకాశాన్ని చేజేతులా కాలదన్నుకున్నారు. పీకల్లోతు రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయారు. గెలుపుపై నమ్మకం పోవడంతో మతిభ్రమించి జగన్ రెడ్డి తుగ్లక్ లా వ్యవహరిస్తున్నారు. జగన్ రెడ్డి కంటే తుగ్లక్కే నయమనిపిస్తున్నారు. ఆయన రాజధానిని ఒక్కసారే మార్చారు. రాజధాని లేకుండానే పదవీకాలాన్ని పూర్తిచేసుకున్న ఘనత అభినవ తుగ్లక్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది. మూడు రాజధానులు కాదు కదా.. ఒక్క రాజధాని కూడా కట్టలేక తన అసమర్థతను చాటుకుంటున్నారు. అభివృద్ధి వికేంద్రకరణ జరగాలంటే రాజధానిని మార్చాల్సిన అవసరం ఏముంది? అభివృద్ధి చేయాలనే సంకల్పం బలంగా ఉండాలి. ఆ చిత్తశుద్ధి లేమితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో రాజధానిపై జగన్ రెడ్డి మాటలను ఎవరూ విశ్వసించరు. అమరావతి రైతుల ఆగ్రహ జ్వాలలే అరాచక ప్రభుత్వానికి చితిమంటలు కాబోతున్నాయి. రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.



## బీటెక్ రవి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

పులివెందుల చైతన్యరథం: పులివెందుల పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి ) ఆయన సతీమణి లతా రెడ్డి ఇరువురు భవిష్యత్తు గ్యారంటీ బాబు షూరిటీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా సాగింది. బుధవారం ఉదయం పుల్లారెడ్డి హాస్పిటల్ నుండి చిన్నరా రూమ్స్ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని , తనను గెలిపించాలని కోరుతున్నారు. ఆయన సతీమణి మాట్లాడుతూ తన భర్తకు ఒక అవకాశం ఇవ్వాలని పులివెందుల పట్టణంలోని ఓటర్లను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## అమరావతి రాజధానికి మరణ శాసనం రాసి నేటికీ 1500 రోజులు!



పెమ్మసాని చంద్రశేఖర్

2019 డిసెంబర్ 17న జగన్ రెడ్డి మూడు రాజధానులు ప్రకటించి అమరావతి రాజధానికి మరణ శాసనం రాసి నేటికీ 1500రోజులు. ప్రజా రాజధాని కోసం తమ ప్రాణప్రదమైన భూముల్నే రైతులు రాసిచ్చేయడం కనీవినీ ఎరుగని త్యాగమైతే-రైతులతో పాటు, రాష్ట్ర భవితనూ బలిపీఠం మీదకు నెట్టారు. ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారం ఇస్తే రాష్ట్రాన్ని దయనీయ పరిస్థితిలోకి నేట్టారు. రాష్ట్రం, ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు. మాకు మా రాజకీయ ప్రయోజనమే ముఖ్యం అన్న విధంగా అమరావతి రెక్కలు విరిసారు. రాజధాని అమరావతి చంద్రబాబు కలల రూపంగా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందడాన్ని భరించలేక రాష్ట్ర పురోగతిని సైతం బలి ఇచ్చారు, నియంతృత్వ ధోరణితో చట్ట బద్ధంగా సాగుతున్న రాజధాని నిర్మాణ మహాక్రతువును ఒక్క పెట్టున కాల దన్నిన వైనం రాష్ట్ర ప్రజలను నిచ్చేష్టులను చేసింది. అమరావతి కి అన్యాయం చెయ్యడం లేదు మిగిలిన ప్రాంతాలకు న్యాయం చేస్తున్నామన్న కపట నాటకంతో అమరావతికి మరణ శాసనం రాశారు. 4-09-2019న అసెంబ్లీ ఏకగ్రీవంగా అమరావతిని రాజధానిగా అంగీకరిస్తూ అన్నీ రాజకీయపక్షాల మద్దతుతో అసెంబ్లీలో తీర్మానం చేసింది గత తెలుగుదేశం ప్రభుత్వం. రాజధాని రాష్ట్రానికి నడిబొడ్డులో ఉండాలి,రాజధానికి కనీసం 30వేల ఎకరాలు కావాలి,13 జిల్లాల చిన్న రాష్ట్రం కాబట్టి ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడం ఇష్టంలేక అమరావతి రాజధానిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నా అంటూ అసెంబ్లీలో ఆనాటి ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి చేప్పిన సూక్తులకు తిలోదకాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే మాటతప్పి, మడమ తిప్పారు. రాజధానిగా అమరావతికి నాడు విపక్షనేతగా జగన్ సైతం సమ్మతించబట్టే తాము భూములిచ్చామన్న రైతాంగం ఆశలకు-వారి దయాధర్మమైన జాగాలో కట్టిన శాసన సభే మరణశాసనం లిఖించింది. అధికారానికి వస్తే అమరావతి సౌభాగ్యాన్ని తుడిచేసి మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని జగన్‌రెడ్డి చెప్పలేదు. ఈ దురాలోచన అధికారం చేపట్టాకే పుట్టుకొచ్చింది. అమరావతి ముంపు ప్రాంతమని, అనువుగాని నేల వల్ల అధిక వ్యయం అవుతుందని,ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా అవినీతి జరిగిందని మంత్రుల ఆరోపణలు ముమ్మరించాయి. అమరావతి శ్మశానం, ఎడారి అని అబద్ధాలు, అర్ధసత్యాలు, అబాండాలతో, రాజకీయ నాటకాలు ప్రదర్శించింది జగన్ ప్రభుత్వం. నవ్యాంధ్రా రాజధానిగా అమరావతి రూపు దిద్దుకొనే శుభ తరుణంలో సీయం జగన్ రెడ్డి వాస్తవాలు వక్రీకరించి సంకుచిత వాదనలతో,స్వార్థ బుద్ధితో, అక్కసుతో, కుల, ప్రాంత బేదాలను సృష్టించి ప్రమాదకర రాజకీయ క్రీడను ఆరంభించి పసలేని,పనికి మాలిన వాదనలతో అమరావతికి రెక్కలు విరిచారు.

### దేశ ఉద్యమాల చరిత్రలో అమరావతి రైతుల ఉద్యమం

దాదాపు 1500 రోజులుగా భూమి పోయి, భుక్తి పోయి జీవనోపాధి కోల్పోయి మానసిక క్షోభతో రైతులు వారికి జరిగిన అన్యాయం పై అవిశ్రాంతంగా ఆవేదనతో సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు. దేశ ఉద్యమాల చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది అమరావతి రైతుల ఉద్యమం. శాంతియుతంగా గాంధేయ మార్గంలో ఉద్యమాన్ని నడిపిస్తున్నారు. ఉద్యమానికి సరికొత్త నిర్వచనం చెప్పి ఉద్యమ గతిని మార్చారు. సీమాంధ్ర కలల రాజధాని నిర్మాణానికి ఏకంగా 34వేల ఎకరాలను స్వచ్ఛందంగా రాసిచ్చిన రైతు కుటుంబాలపై ప్రభుత్వం లాఠీ కరాళనృత్యం చేసింది .మంత్రులు, అధికార పార్టీ నాయకులు వెకిలిగా,పరుష పదజాలంతో మాట్లాడుతూ రైతుల మనస్సులు గాయపరిచేలా ఇష్టాను సారం మాట్లాడారు. రాళ్లు, చెప్పులు రువ్వుతు మహిళా రైతులు అని కూడా చూడకుండాదళితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. పోలీసులను ప్రయోగించి దమనకాండ చేస్తుంటే దిక్కు తోచక దిక్కులు పిక్కటిల్లేలా నాలుగేళ్లుగా హాహాకారాలు చేస్తున్నారు రైతులు.రాజధాని ప్రాంతాన్ని పాడుబెట్టి అక్కడ ఉన్న నిర్మాణ సామాగ్రి, ఇనుము, ఇసుక, మట్టి.. చివరకు రోడ్లు కూడా తవ్వి బయటకు తరలించారు. రాజధాని రైతుల ఉద్యమం అణచి వేసేందుకు చెయ్యని ప్రయత్నంలేదు. సెక్షన్ 144, సెక్షన్ 30 విధించి రాజధాని ప్రాంత ప్రజలను స్వేచ్ఛగా తిరగనివ్వకుండా నిర్బంధించి,పోలీసులు కవాతులు చేసి భయభ్రాంతులకు గురిచేసారు. రైతులకు కౌళ్లు కూడా సకాలంలో ఇవ్వడం లేదు. వారిని అడుగడుగునా అవమానిస్తూ వారి న్యాయమైన హక్కుల కోసం చేస్తున్నటువంటి ప్రతి కార్యక్రమాన్ని కర్కశంగా అణచివేసారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలను తలదన్నే రీతిలో అమరావతి నిర్మాణం జరుగుతుందని,13 జిల్లాల అభివృద్ధికి పుష్కలంగా నిధులు అందించే పారిశ్రామిక కేంద్రంగా నిలుస్తుందని ఆశిస్తే జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే అమరావతి పై విషం కక్కి రెక్కలు విరిశారు.

చైతన్యరథం

# కాకాణికి రైతుల గురించి ఆలోచించే తీరిక లేదు: సోమిరెడ్డి

**- దోచుకోవడం దాచుకోవడంపైనే ఆయన దృష్టి**

**- ఆర్ వై పాలెంలో టిడిపిలో చేరికలు**

నెల్లూరు చైతన్యరథం: సోమశిల దక్షిణ కాలువ, కండలేరు ఎడమ కాలువ ద్వారా వేల ఎకరాలకు నీరు అందక రైతులు అల్లాడుతుంటే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణికి రైతుల సమస్యల గురించి ఆలోచించే తీరిక కూడా లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం పొదలకూరు మండలంలోని ఆర్.వై పాలెం గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి, ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ కండలేరు లిఫ్ట్‌కి కరెంటు బిల్లులు కట్టక 9 నెలలుగా ఆగిపోయిందని, సోమశిల దక్షిణ కాలువకు నీరు అందక మండలంలోని పలు గ్రామాల రైతులు అల్లాడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కండలేరులో 8 టిఎంసిలు ఉన్నప్పుడు కూడా నీరు అందించామని, ప్రస్తుతం 12 టీఎంసీలు ఉన్న నీరు ఇవ్వలేకపోతున్నారన్నారా అని ప్రశ్నించారు. రైతుల సమస్యల పైన అవగాహనలేని కాకాణి, వ్యవసాయ మంత్రైతే ఇలాగే ఉంటుందని ధ్వజమెత్తారు.

మిచాంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇంతవరకు నష్టపరిహారం అందలేదన్నారు. నేషనల్ హైవే



67 బద్వేల్ నుంచి గురివిందపూడి వెళ్లే నాలుగు లైన్ల రహదారి భూ సేకరణకు సంబంధించిన నష్టపరిహారం పంపిణీలో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. కాకాణి వారికి సరైన నష్టపరిహారం ఇప్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. తాము మంత్రిగా ఉన్నప్పుడు ప్రజల పక్షాన నిలబడ్డామన్నారు. మంత్రి కాకాణి పొజిషన్‌ల్లో ఉన్నా, అపోజిషన్‌లో ఉన్నా ఒకటేనన్నారు.

ఇసుక, గ్రావెల్, తెల్లరాయి లాంటి ప్రకృతి సంపదను దోచుకోవడం దాచుకోవడంలోనే అయన శ్రద్ధ ఉంటుందని ప్రజా సమస్యల పైన ఉండదన్నారు.

ఆయనలాగే పొదలకూరులో ఆయనకు కుడి, ఎడమ భుజాలుగా ఉన్న వైసీపీ నాయకులు అక్రమ లేఅవుట్ల పరంపర కొనసాగిసున్నారన్నారు.

పంట కాలువలను, కొండ పోరంబోకు, ప్రభుత్వ భూములను ఆక్రమించి లే అవుట్లు వేస్తున్నారని తాము అధికారంలోకి రాగానే వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు.

రైతులకు నష్టం జరిగితే సహించమన్నారు. గ్రామంలోని ఎస్సీకాలనీలో దేవరపాటి హనుమంతు, నారాయణ, పెంచల నరసమ్మ,కామంచి రాములమ్మ,దేవరపాటి మారుతీ అనే రెండు కుటుంబాల వారు టీడీపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆర్.వై పాలెం టీడీపీ నాయకులు నల్లగంగు వెంకటేశ్వర రెడ్డి, అల్లం దశయ్య, మందపల్లి ప్రవీణ్ ,నల్లగంగు వినయ్ కుమార్ రెడ్డి ,అట్ల గోపాల్ రెడ్డి, జనసేన నాయకులు దాసినేటి అనిల్ కుమార్, బండి మనోజ్ కుమార్, పసుపులేటి ప్రసాద్ , మహేష్ ,చిలకల భాస్కర్, రాంబాబు ,రవి ,గిరీష్ ,టీడీపీ మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు,ప్రధాన కార్యదర్శి కృష్ణ,బక్కయ్య నాయుడు ,పులిపాటి వెంకటరత్నం నాయుడు, అక్కెం సుధాకర్ రెడ్డి, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి ,దోగోలు భాస్కర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, జమీర్, సుగుణమ్మ,అరుణ పాల్గొన్నారు

# ఆసరా పేరిట మోసానికి తెరలేపిన జగన్..

## - వైసీపీ దిగిపోవడమే మహిళలకు పెద్ద వరం

**- రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి**



రాయచోటి చైతన్యరథం: జగన్ రెడ్డి నువ్వు దిగిపోవడమే మహిళలకు పెద్ద ఆసరా అని, ఆసరా అనే పేరుతో మోసానికి తెరలేపిన ముఖ్యమంత్రి నువ్వే అని, రాబోయే ఎలక్షన్స్ లో వైసీపీ గద్దె దిగిపోవడం ఖాయమని రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డి నోరు తెరిస్తే అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే ఆచరణలో మాత్రం మహిళలను నిట్ట నిలువుగా మోసం చేస్తున్నాడని జీతాలు పెంచమని వేడుకున్న అంగన్వాడీలపై కక్ష కట్టి ఉక్కు పాదం మోపిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి అని మళ్లీ ఆసరా కింద మహిళలను ఉద్ధరిస్తానన్నడం సిగ్గుమాలిన చర్య కాదా ? అని ఆయన ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో పొదుపు మహిళలకు సున్నా వడ్డీ 5 లక్షల వరకు వర్తింప చేశారని అధికారంలోకి వస్తే పది లక్షల కూడా పెంచుతానని నమ్మించి తీరా అధికారంలోకి రాగానే మూడు లక్షలకు కుదించి డోక్రా మహిళలను మోసం చేయడం నిజం కాదా ? జగన్ రెడ్డి అని ఆయన అన్నారు. డ్వాక్రా రుణమాఫీ అనేది ఒక పెద్ద జగనాటకమే అని ఆయన అన్నారు తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ ని పక్కాగా అమలు చేసిందన్నారు . మహిళలను మోసం చేస్తూ ద్రోహం చేసే ముఖ్యమంత్రి ఎవరైనా ఈ దేశంలో ఉన్నారంటే అది ఒక జగన్మోహన్ రెడ్డి అని అన్నారు మద్యనిషేధం చెల్లెమ్మ మద్య నిషేధం చెల్లెమ్మ అంటూ మాటలు చెప్పి మధ్యాన్ని పూర్తిగా నిషేధిస్తేనే మరలా ఓటు అడుగుతాను అన్నా నువ్వు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతావని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం ఏరులైపాడుతోందని గంజాయి గుట్కా అమ్మకాలు రాజ్యమేలుతున్నాయని ఆయన తీవ్రంగా ఆరోపించారు రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తప్ప వీటన్నిటిని నిర్మూలించడం కష్టం అవుతుందనీ అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర మరల అభివృద్ధి బాటలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా రాయచోటి పట్టణ అధ్యక్షులు ఓనమాల ఖాదర్ వలీ , రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు

# ఉలవపాడులో ఘనంగా జయహో బీసీ



కందుకూరు చైతన్యరథం: ఉలవపాడులో జయహో బిసి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, పార్లమెంట్ పరిధిలోని వివిధ బిసి కమిటీల నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సదస్సుకు తరలివచ్చి జయప్రదం చేశారు.

ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బీసీలకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని అన్ని విధాలా మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయనవిమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటే, ఈ ప్రభుత్వంలో వైసిపి ప్రజాప్రతినిధులే బీసీలపై హత్యలు, దాడులకు తెగబడ్డారని అన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి ఏమో, నా బీసీలు అంటూ చిలక పలుకులు పలుకుతుంటారని, మరోవైపు వారికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా అవమానాలపాలు చేస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికలకు ముందు కందుకూరు నియోజకవర్గంలోని బీసీ సోదర సోదరీమణులంతా ఒక్కసారి ఆలోచించుకొని ఓటు వేయాలని ఆయన సూచించారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే బీసీలకు అన్ని రంగాలలో తగిన ప్రాధాన్యత దక్కుతుందని, బీసీలంతా ఐక్యంగా ఈసారి కందుకూరులో తన గెలుపుకు సహకరించాలని ఇంటూరి కోరారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మద్దసాని కృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఓగుబోయిన యానాది, నాయకులు షేక్ బాజీ, పోలుబోయిన శ్రీనివాసులు, అమ్మనబ్రోలు మాధవ, కన్నా ప్రసాద్, బాలమురళి, కొల్లి శేషయ్య, మిరియం మల్లికార్జున, ఎండేటి శీను, సన్నిబోయిన ప్రభావతమ్మ, బెల్లంకొండ సుబ్బరత్తమ్మ, బడితల శివ, మందాడి హనుమంతరావు, మద్దసాని మహేంద్ర, చాతల భాస్కర్, మద్దసాని నవీన్, గొత్తుల జనార్ధన్, అమ్మనబ్రోలు శీను, ఎండేటి హరిబాబు, కొల్లి వెంకటరమణ, మద్దెల శ్రీధర్, మల్లవరపు శీను, గొల్లపోతు యానాది, పంతంగి బాలకృష్ణ, అవుల రఘురామయ్య, మందాడి వెంకటేశ్వర్లు, మందాడి శ్రీను, శ్రీను అవుల వాసు, బత్తిన రమేష్, బడితల స్వరాజ్యం, శ్రీరాములు, పవన్, గ్రామ పార్టీ అధ్యక్షులు, కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు: మన్నవ మోహన్‌కృష్ణ



గుంటూరు చైతన్యరథం: చదువులో ప్రతిభ కనపరిచే విద్యార్థులకు పేదరికం అడ్డుకాకూడదని చాలా మంది పేద విద్యార్థులకు తనవంతుగా భరోసా కల్పిస్తూ విద్యార్థులకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ అండగా నిలుస్తున్నారు. విద్యార్థులు చదువుకునేందుకు అవసరమైన పుస్తకాలు, దుస్తులతో పాటు ఆర్థిక అవసరాలను తన మన్నవ మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేస్తున్నారు. తాజాగా గుంటూరు శ్రీనివాసరావు తోట 6వ లైన్‌కు చెందిన చింతా ఆదిత్య ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

విషయం తెలుసుకున్న మన్నవ మోహనకృష్ణ చంద్రన్న విద్య దీవెన పేరుతో అర్థిక సాయం అందజేశారు. ఆదిత్య ఇంటికి వెళ్లి అర్థిక సాయం చేశారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని పేదింట్లో పుట్టిన ప్రతి ప్రతిభావంతుడు ఉన్నత చదువులు చదవాలనే ఆశయంతో ఆనాడు చంద్రబాబు ప్రభుత్వం ఫీజురీయింబర్సుమెంట్ ఇచ్చారని, టీడీపీ ప్రభుత్వం 16 లక్షల మందికి ఫీజురీయింబర్సుమెంట్ కల్పిస్తే... నేడు జగన్ ప్రభుత్వం 10 లక్షల మందికి కుదించి విద్యార్థులకు ద్రోహం చేశారని, చదవుకునే విద్యార్థులకు ఫీజురీయింబర్సుమెంట్ పథకాన్ని పూర్తిగా రద్దు చేసి ద్రోహం చేశాడని అన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులు ఎవరైనా సరే చదువుకోవాలని ఆశ వుండి ఆర్థిక ఇబ్బందులతో చదువుకోలేక పోతున్నవారు. చదువును మధ్యలో ఆపేసిన వారు ఎవరైనా సరే తమను సంప్రదిస్తే అలాంటివారికి తమను సంప్రదిస్తే అలాంటి వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మన్నవ మోహనకృష్ణ వెల్లడించారు.

# ప్రజల గుండెల్లోనే పరిటాల రవీంద్ర

**- టీడీపీ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు -**



రాజానగరం చైతన్యరథం: ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానీయుడు పరిటాల రవీంద్రని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు కొనియాడారు. దివంగత పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా రాజనగరం నియోజకవర్గం కోరుకొండ మండల పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, స్థానిక నేతలతో కలిసి పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు మాట్లాడుతూ, ప్రత్యర్థుల దాడిలో పరిటాల రవి చనిపోయి 19 ఏళ్లు గడిచినా.. ప్రజల గుండెల్లో ఇప్పటికీ జీవించే ఉన్నారని అన్నారు. పేదల కోసం కష్టపడిన ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు రవీంద్ర అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## టీడీపీ అధికారంలోకి రాగానే

# సూపర్ సిక్స్ పథకాలను అందిస్తాం!

- మన్నే సుబ్బారెడ్డి

**డోన్ (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అందిస్తామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. పట్టణంలో 24వ వార్డు నందు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు.తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ అవుతాయని .దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా. అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం.యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు.బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తాం. పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమం. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం చేయనుందని అన్నారు. అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో స్థానికుడైన నాకు డోన్ లో ఎమ్మెల్యే అయ్యేందుకు 50సంవ్సరాల తరువాత అవకాశం వచ్చింది కావున నన్ను ఆశీర్వదించవలసినదిగా కోరుతున్నానని అన్నారు.

వార్డు నాయకులు: మైనారిటీ కమిటి ప్రధాన కార్యదర్శి అలీబాబా.

ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ అలా మల్లిఖార్జున రెడ్డి. నంద్యాల జిల్లా టీడీపీ టీఎన్‌టీయూసీ అధ్యక్షులు అజీజ్,



నంద్యాల జిల్లా టీడీపీ కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, డోన్ పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు మద్రి ఉపేంద్ర, డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, డోన్ పట్టణ టిడిపి తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సిటీకేబుల్ కిరణ్, డోన్ పట్టణ టిడిపి కమిటీ నాయకులు పాలరాజు, డోన్ నియోజకవర్గ టిడిపి ఐటిడిపి అధ్యక్షులు హుస్సేన్ పీరా, డోన్ మండలం టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కోనేటి కాశీ విశ్వనాథ్, హనుమంత రెడ్డి, ఐటిడిపి హ్యుమయూన్, చిన్న కాంత్, పెద్ద కాంత్, పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, తెలుగుయువత కమిటీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, తెలుగుయువత కమిటీ నాయకులు బబ్లూ యాదవ్, వేంకటేశ్వర్లు, సర్దార్ పాష, గుల్షన్ , శేఖర్ గౌడ్, యూనిట్ ఇంచార్జ్ వీరాంజి, పట్టణ కమిటీ నాయకులు నాగేంద్ర, ఐటిడిపి టీఎడ్ భాషా, ఐటిడిపి పార్థు, ఐటిడిపి మురళీ, దాస్ శ్రీను, ఐటిడిపి షేక్షా,ఐటిడిపి ఖాజా,కబీర్ దాస్, సుధ .షాష,మెకానిక్ భాష, షాష, , రామాంజినేయులు,కాజా, మల్లిఖార్జున, సురేష్, మధు, బ్రహ్మయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దముడియంలో జయహో బీసీ

- నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి

**జమ్మలమడుగు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్దముడియం మండలం కు సంబంధించిన "జయహో బీసీ" క్షేత్రస్థాయిలో బీసీల సమస్యలు గుర్తించి వారి నుండే నాయకుల్ని వెలికి తీసే కార్యక్రమాన్ని జమ్మలమడుగు నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ పుట్టుకనే బడుగు బలహీన వర్గాలనుంచి పుట్టిందని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బీసీలకు తగిన ప్రాముఖ్యత కల్పిస్తూ బీసీలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందిస్తూ బీసీల పట్ల చిత్తశుద్ధి కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ లో భాగంగా దేశంలోనే మొదటిసారిగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చే వారికి అన్ని విధాల అండగా నిలవాలని నిశ్చయించుకుంది తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఉన్న ఈ సైకో జగన్ ప్రభుత్వం బీసీలకు ఏ ఒక్క మేలు చేయకపోగా బీసీలను పట్టించుకున్నా పాపాన పోలేదు. ఈ సైకో జగన్ ప్రభుత్వాన్ని దించాలని కోరారు. బీసీలు అంతా ఏకమై మరల చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని రాష్ట్రంలో బీసీలు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి గారు. బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల కొండయ్య. జిల్లా అధికార ప్రతినిధి పొన్న తోట శ్రీనివాసులు పెద్దముడియం మండలం పరిధిలోని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పామిడిలో జయహో బీసీ కార్యక్రమం

- పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి జితేంద్ర గౌడ్



**గుంతకల్లు (చైతన్యరథం):** నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ అధ్యక్షతన పామిడి మండలం కేంద్రంలోని రహమాత్ ఫంక్షన్ హాల్ నందు జయహో బీసీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీసీ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, పూల నాగరాజు,మరియు యువ నాయకులు : అనిల్ గౌడ్, ధర్మతేజ్ గౌడ్, రామ్ తేజ్ గౌడ్ వివిధ రకాల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం బీసీ సెల్ సాధికారిక కమిటీ సభ్యులు : గంజి నాగరాజు, పాల మల్లికార్జున,వన్నూరు,టీ.కేశప్ప వాల్మీకి ప్రతాప్ నాయుడు,తలారి మస్తానప్ప,శేషు, విశాలాక్షి,కురుబ చంద్ర శేఖర్,బ్యాల్ల నాగేంద్ర, గుమ్మ నూరు వెంకటేష్,నాగభూషణం,నారాయణస్వామి, లక్ష్మీ నరసింహ,రమేష్ బాబు, చంద్రశేఖర్, అప్పన్న కుమార్, సుంకప్ప,గాదిలింగ గౌడ్,శివశంకర్ వెంకటరమణ, వై రామాంజనేయులు, గౌస్ పిరా, పాళ్యం నారాయణస్వామి,జింకల రామకృష్ణ,వడ్డే శివ కుమార్,ఆనంద్ బాబు,పల్లె శ్రీనివాసులు,ఆదినారాయణ,ఓబులాపురం వెంకటేష్,రాజేష్ నాయక్, రమేష్ నాయక్, జయకుమార్, కదిరి, రామాంజనేయులు నాయక్,రవినాథ్ గౌడ్,శ్రీనివాసులు,సుదర్శన్ బాబు,వెంకటేష్ సుంకప్ప,వన్నూరప్ప,రాయల్ రామయ్య,బీసీ హరి,లక్ష్మి నారాయణ రెడ్డి,ప్రభాకర్ చౌదరి,బొల్లు శ్రీనివాస్ రెడ్డి, దాసు, వెంకటేష్, మల్లికార్జున, 3వ సూరి, మాధవ, చీమల రాము,జింకల సంజీవ్ కుమార్,బొమ్మ మోహన్, మహమ్మద్ రఫీ, మాలిక్, హరికృష్ణ, జనసేన ధనుంజయ,నారాయణస్వామి, 9వార్డు శివ మరియు పార్లమెంట్ బీసీ సాధికార కమిటీ సభ్యులు, నియోజకవర్గ బీసీ నాయకులు టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



**నెల్లూరు (చైతన్యరథం):** టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, టీడీపీ మినీ మేనిఫెస్టో, ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని వారి సమస్య తెలుసుకుంటూమాజీ మంత్రి పొంగూరు నారాయణని గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది. ధర్మవరం మాట్లాడుతూ.. ఈ నాలుగున్నర సంవత్స రంలో అన్ని రంగాల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విఫలమైంది. అన్ని వర్గాల ప్రజలను జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడన్నారు. యువగళం పాదయాత్రతో లోకేష్ బాబు యువతరంలో చైతన్యం తీసుకొచ్చారన్నారు. జగన్ వ్యవస్థల మేనేజ్మెంట్ పతాక స్థాయికి చేరింది. అవినీతి కేసుల నుండి తనకు రక్షణగా నిలిచే అధికారాన్ని నిలబెట్టుకోడానికి ప్రజాస్వామ్య వ్యవస్థలను విషపూరితమైన కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. ఓట్లు సీట్ల కోసం కాకుండా రాక్షసుడు నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చారన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ- జనసేనల ప్రభుత్వాన్ని 160 సీట్లతో గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఇక్కడ నెల్లూరులో భారీ మెజారిటీతో నారాయణ గెలవడం తథ్యం ఇది ప్రజల మాట అని సుబ్బారావు అన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన నియోజకవర్గానికి పిలుపునిచ్చారు.

# ఓటు అనే వజ్రాయుధంతోనే మంచి పాలనకు నాంది!

- జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** ఐదు సంవత్సరాల పాటు మనల్ని పరిపాలించేవారు ఎటువంటివారు కావాలనేది నిర్ణయించుకుని ఒక్కరోజు వేసే ఓటు అనే వజ్రాయుధమే మంచి పాలనకు నాంది పలుకుతుందని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. బుధవారం సాయంత్రం 4వ డివిజన్ శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీలో డివిజన్ లోని స్థానిక మహిళతో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడింది, ఏ విధంగా నష్టపోయింది అనేది చర్చించుకోవడం జరిగిందన్నారు. దానికి అనుకూలంగా రాబోయే కాలంలో ఏ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే మంచి జరిగిద్ది అనేదానిపై కూలంకుశంగా చర్చించుకొని మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఓటు వేసేందుకు దగ్గర్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై స్థానికుల కోరికమేరకు గద్దె రామమోహన్ ఎన్నికల కమిషన్ వారికి ఒక ప్రతిపాదన చేయడం జరిగిందన్నారు. ఆ ప్రతిపాదన సాకారం కాబోతున్న సమయంలో అధికార పార్టీ వారు కాలోడ్డుతున్నారన్నారు. పోలింగ్ కేంద్రం అనేది ఓటర్లకు రెండు కిలోమీటర్ల లోపే ఉండాలని ఎన్నికల కమిషన్ నిబంధనలో ఉంటే, దాన్ని కాదని అధికార పార్టీ వారు దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాన్నే కొన సాగించాలని అధికారులపై ఒత్తుడుకు తేవడం చూస్తుంటే అక్కడ ఏ అసాంఘిక



కార్యక్రమాలు చేయడానికి కుట్రలు పన్నుతున్నారు అనేది ఎన్నికల సంఘం వారు గ్రహించాలన్నారు. రాజకీయ పార్టీలు ఏవైనా ప్రజలకు పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉంటేనే వారు అధిక సంఖ్యలో ఓట్లు వేయడం జరుగుతుందన్నారు.

జగన్ పాలనలో ప్రజా వేదికను కూల్చారు, అమరావతిని నాశనం చేశారు పోలవరాన్ని పాడు పెట్టారు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, ఇటువంటి పాలకులకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలి అంటే వారి ఓటును వారు తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు కియా లాంటి పరిశ్రమల అభివృద్ధి వల్ల దాని అనుబంధం పరిశ్రమలు వచ్చి ఫలితంగా యువతకు ఉద్యోగాలు వస్తాయి అని ఆలోచన చేస్తే, ప్రస్తుత పాలకులు ఉన్న పరిశ్రమలు వెళ్లగొట్టి యువతను నిరుద్యోగులు చేశారన్నారు. అమర్ రాజా పరిశ్రమను అలాగే లూలు కంపెనీలను వెళ్లగొట్టడం ద్వారా రాష్ట్రానికి ఆదాయం తగ్గిపోవడంతో పాటు యువతకు ఉద్యోగాల కొరత ఏర్పడిందన్నారు. ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి కింద ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తానన్న జగన్ అధికారంలోకి వచ్చాక ఒక్కరికే అంటూ మాట మార్చి అది కూడా రూ.13 వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి వస్తే ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి ఒక్కొక్కర్కి రూ.15 వేలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు, 18 సంవత్సరాల దాటిన మహిళలకు ఇంటిలో ఎంత మంది మహిళలు ఉంటే అంత మందికి నెలకు 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో అట్టడుగుకు వెళ్లిన వర్గాలను ఉన్న స్థాయికి తీసుకువచ్చేందుకు, అదేవిధంగా అభివృద్ధి కూడా సమ పాలనలో చేయడం జరగాలి అంటే చంద్రబాబు పాలనరావాలన్నారు. చంద్రబాబు భారతదేశానికి ఒక దిక్సూచి అని, చంద్రబాబు ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప జగన్ ప్రభుత్వంలో రాష్ట్రములో జరిగింది ఏమీ లేదని, చంద్రబాబు ఆక్వా రైతులకు సబ్సిడీ రుణాలు ఇస్తే జగన్ వాటిని రద్దు చేశాడన్నారు. 3 సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎం.పిగా గద్దె రామమోహన్ విజయవాడకు సేవలందించడం జరిగిందని, మళ్లీ రాబోయే రోజుల్లో నిజాయితీకి కట్టుబడి ఉన్న గద్దె రామమోహన్ కు ప్రజలు తప్పకుండా ఓట్లేసి గతం కంటే ఎక్కువ మెజార్టీతో గెలిపిస్తారని ఇక్కడ వారంతా ఆశాభావం వ్యక్తం చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవినేని అపర్ణ, గుజ్జర్లపూడి నాగేశ్వరావు, మన్నే విజయ, కొసరాజు పరమేశ్వరరావు, కే ఉమా, చలసాని రోజా, కొలసాని నాగమణి, గుంటుపల్లి భవాని తదితరులు పాల్గొన్నారు.

# పరిటాల రవి ఒక వ్యక్తి కాదు.. శక్తి !

- విమర్శలు, నీచపు మాటలతో ఆయన స్థాయిని తగ్గించలేరు
- పరిటాల రవి మా స్ఫూర్తి, ఆత్మనే మమ్మల్ని నడిపిస్తోంది.. శ్రీరామ్
- ఘనంగా పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి
- జనసంద్రంగా మారిన వెంకటాపురం
- ప్రముఖుల హాజరు.. వేలాది మందికి అన్నదానం
- భూమి ఉన్నంత వరకు పరిటాల రవిని మర్చిపోరు : పరిటాల సునీత





**రాప్తాడు (చైతన్యరథం) :** మాజీ మంత్రి, దివంగత నేత పరిటాల రవీంద్ర ఒక గొప్ప వ్యక్తి మాత్రమే కాదని.. ఆయన ఒక శక్తి అని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, తెలంగాణ, లండన్ వంటి ప్రాంతాల్లో పరిటాల రవి 19వ వర్ధంతిని పెద్ద ఎత్తున నిర్వహించారు. వెంకటాపురంలో వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, టీడీపీ కార్యకర్తల నడుమ రవికి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా పరిటాల సునీత, శ్రీరామ్ తో పాటు వారి కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. కాసేపు అక్కడే కూర్చుని.. రవితో గడిపిన క్షణాల గురించి స్మరించుకుని ఉద్వేగానికి గురయ్యారు. అనంతరం జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు ఘట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని సునీత, శ్రీరామ్ ఇతర కుటుంబ సభ్యులు ప్రారంభించారు. రవికి నివాళులర్పించిన వారిలో అనంత, సత్యసాయి జిల్లాల తెదేపా అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు, బి కే పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, కురుబ సవిత, నర్సానాయుడు, కేశవరెడ్డి ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

**పరిటాల రవి పేరు ఎప్పటికీ నిలిచే ఉంటుంది.. పరిటాల సునీత**

పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం పరిటాల సునీత మాట్లాడుతూ రవిగారు చనిపోయి 19ఏళ్లు అయిందంటే నమ్మబుద్ధి కావడం లేదన్నారు. ఆయన చేసిన కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఎంతో మంది పుడుతారు.. చనిపోతారని.. కానీ చరిత్ర కొంత మందిని మాత్రమే గుర్తు పెట్టుకుంటుందన్నారు. అందులో ఎన్టీఆర్, పరిటాల రవి పేర్లు భూమి ఉన్నంత వరకు ఉంటాయన్నారు. ఆయన ఆశయాల్ని పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొనసాగిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షాన ఆయన నిలబడ్డారని.. అందుకే నేటికీ ఆయన గురించి గొప్పగా చెప్పుకుంటారన్నారు.

రవి వర్ధంతి సందర్భంగా అనంతపురం జిల్లానే కాకుండా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు విదేశాల్లో కూడా సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఆయనపై చూపుతున్న ప్రేమకు వెలకట్టలేమన్నారు. మరోవైపు కొంత మంది ఆయన గురించి ఘెరంగా మాట్లాడుతున్నారని.. అసలు వారికి పరిటాల రవి గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. ఇలాంటి పిచ్చి కూతలతో ఆయన చరిష్మను ఇంచు కూడా కదల్చలేరన్నారు.

**పరిటాల రవి స్ఫూర్తితోనే ముందుకు సాగుతాం.. పరిటాల శ్రీరామ్**

పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ఆయన చనిపోయి 19ఏళ్లు అయిందంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. కానీ ఆ రోజు ప్రజల్లో ఏ విధంగా ఉన్నారో ఈరోజు కూడా భౌతికంగా లేకపోయినా.. అంతే చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఎన్ని రోజులు బ్రతికామన్నది కాదు.. ఎలా బ్రతికామన్నది ముఖ్యమని.. సమాజం కోసం, సమాజహితం కోసం పరిటాల రవి బ్రతికారు కాబట్టే.. ఇన్ని రోజులు ఆయన ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. అలాంటి వ్యక్తి కొడుకుగా పుట్టినందుకు గర్వంగా ఉందని.. ఆయనను తలుచుకుని ఏ కార్యక్రమం చేపట్టినా సక్సెస్ అవుతుందన్నారు. పరిటాల రవి స్ఫూర్తి, ఆత్మనే మమ్మల్ని నడిపిస్తోందన్నారు. వర్ధంతి సందర్భంగా చాలా చోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారని.. వారిచ్చే ప్రతి రక్తపు బొట్టు రవిపై ఉన్న అభిమానాన్ని చాటుతోందన్నారు. అంతే కాకుండా చాలా మంది ప్రాణాలు నిలబెడుతోందన్నారు. పరిటాల రవి స్ఫూర్తితో ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాల్ని కొనసాగిస్తామన్నారు. రక్తదానం పై ఆయన జిల్లాలో ఎంతో అవగాహన తెచ్చారన్నారు. రవి చనిపోయిన రోజు నుంచి తమను వెన్నంటే ఉంటూ నడిపిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అంటూ శ్రీరామ్ అన్నారు.

## కాశీరావుపేటలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

- దొమ్మలపాటి రమేష్



**మదనపల్లి (చైతన్యరథం):** నియోజకవర్గం, మదనపల్లి మండలం దిగువ కాశీరావుపేటలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ మానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ మహిళలను యువతను ఆకట్టుకుంటూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు భవాని ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి చల్లా శ్రీనివాసులు, యునిట్ ఇంచార్జి చల్లా నరసింహులు, మునిరాజ, మండల తెలుగుయువత అధ్యక్షులు రమణ యాదవ్, జయరామ్, సహదేవ మరియు మండల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యం!

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం): గోనెగండ్ల మండల కేంద్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు చేసిన అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు బుధవారం ఆయన గ్రామంలో పలు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఏ వీధికి వెళ్లిన అడుగడుగునా సమస్యలే ఎదురవుతున్నాయని సమస్యలతో గ్రామ ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థలు, సీసీ రోడ్లు లేక, తాగేందుకు కనీసం త్రాగునీరు అందుకే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. సర్పంచ్ నిధులను వైసీపీ ప్రభుత్వం మళ్లించుకుని గోనెగండ్ల గ్రామానికి అన్యాయం చేసిందని మండిపడ్డారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పితే ఈ ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం హయాంలో ఎలాంటి అభివృద్ధి జరిగిన దాఖలాలు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వత తాగునీటి పరిష్కారం చేయడంతో పాటు గ్రామంలో సమస్యగా మారిన సీసీ డ్రైనేజీ వ్యవస్థలను సరి చేస్తామని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు

## బీసీలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది తెలుగుదేశం

- జయహో బీసీ సభలో మంత్రాలయం పార్టీ ఇన్‌ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం (చైతన్యరథం) :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి వెన్నెముక లాగా ఉండి వారిని అభివృద్ధి చేసిన ఘనత...బీసీల పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీనేనని మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. నియోజకవర్గం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఉరుకుంద(ఈరన్న) లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని అనంతరం నాగరాజు స్వామి సేవా సంఘం హాల్ నందు జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొని పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి వెన్నెముక లాగా ఉన్నారని, బీసీల పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ, బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పెంచి, బీసీ సబ్ ప్లాన్, ఆదరణ పథకాలు అందించి బీసీలను అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది, ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాలలో బీసీల రక్షణ చట్టం, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషలను 24 శాతంకు తగ్గించి బీసీ సబ్ ప్లాన్ నిధులను వేరే పథకాలకు మళ్లించి ఆదరణ పథకాలను పూర్తిగా రద్దుచేసి బీసీలపైన బీసీ నాయకుల పైన అనేక అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న బీసీల ద్రోహి జగన్ రెడ్డి,మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అనేక నామినేటెడ్ పోస్టులు,పార్టీలో అనేక కీలక పదవులు ఇప్పించి ఎంతోమంది బీసీ నాయకులను జడ్పిటిసిలుగా, ఎంపీపీలుగా, సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా చేసి ప్రోత్సహించానని మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి బీసీలను ఒక్కరిని కూడా ఎదగకుండా అన్ని రకాలుగా అణగాతొక్కుతున్నాడని విమర్శించాడు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చన్న బసప్పదని , క్లస్టర్ ఇంచార్జిలు వెంకటపతి రాజు , కొట్రెష్ గౌడ్, బీసీ సెల్ నియోజక వర్గ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి విజయరామరెడ్డి, నీలకంఠ రెడ్డి, టిప్పు సుల్తాన్, రాజానంద్,బాపూరం వెంకటరెడ్డి, దమ్మూర్దిన్నె రమేష్ గౌడ్, కురుగోడు, రాజబాబు ,రహిమాన్,తిప్పలదొడ్డి మల్లయ్య, ఎరిగిరి బసవరాజు, రమేష్, నరసింహులు, ఈరప్ప, తిక్కయ్య, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## వైసీపీ పనితీరును ఎండగడదాం: శివరామ్



**మైదుకూరు (చైతన్యరథం):** కర్నూల్ జిల్లా తెదేపా కార్యాలయంలో జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమనికి మైదుకూరు నియోజకవర్గము నుండి నేట్లపల్లి శివరామ్‌ని రాబిన్ శర్మ టీమ్ సూచించారు. తదనంతరం తిరుపతి తిరుమల మాజీ ఛైర్మన్, మైదుకూరు నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ వెన్నుదట్టి ప్రోత్సహించి కార్యక్రమానికి హాజరవ్వాలని తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్‌ని ఆదేశించారు. కర్నూల్ జిల్లా తెదేపా అధ్యక్షులు బిటి నాయుడు అధ్యక్షతన శాసన మండలి సభ్యులు కంచం శ్రీకాంత్ ముఖ్య అతిథిగా జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి శివరామ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం బాబుషూరిటీ..భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్, ఓటర్ వెరిఫికేషన్ వంటి కార్యక్రమాలను బాధ్యతగా బూత్ ఇంచార్జి,యూనిట్ ఇంచార్జి, క్లస్టర్ ఇంచార్జీలతో కలిసి క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించి, వైసీపీ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను, అసమర్థ నిర్ణయాలను ప్రజల్లో ఎండగట్టి నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ని గెలిపించుకుంటామని శివరామ్ ప్రసంగించారు.

### జగన్‌పై సమరంలో

# ప్రతి కార్యకర్తా ఒక సైనికుడు కావాలి : ప్రత్తిపాటి

**- తెదేపా సమగ్ర శిక్షణ కార్యక్రమంలో శ్రేణులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** రానున్న ఎన్నికల సమరానికి తెలుగుదేశంలోని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా నిలబడాలని, నియంత జగన్‌ను ఓడించి, తరమడమే అందరి లక్ష్యం కావాలని మాజీమంత్రి ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. ముందున్నది ఎంతకైనా తెగించే ప్రమాదకరమైన ప్రత్యర్థిని, అలాంటి వ్యక్తుల్ని, పార్టీల్ని ఎదుర్కొనే క్రమంలో మరింత అప్రమత్తత, సన్నద్ధత అవసరమని పార్టీ శ్రేణులకు ఆయన హితబోధ చేశారు. ఇవే విషయాలపై తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తెదేపా సమగ్ర శిక్షణ కార్యక్రమంలో మాజీమంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమ, జవహర్‌తో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఓటరు జాబితా పరిశీలన, సోషల్ మీడియాలో ప్రచారం, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, రియల్ టైమ్ స్ట్రాటజీ, మన టీడీపీ యాప్‌పై విస్తృత ప్రచారం కల్పించేలా ఇప్పటికే నియోజకవర్గానికి ఐదుగురి చొప్పున ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు. 35 నియోజకవర్గాల నుంచి ఎంపిక చేసిన వారంతా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్ రాష్ట్రానికి చేసింది ఏమిటో? చేయనిది ఏమిటో ఆ పార్టీని వీడుతున్న నాయకులే చెబుతున్నారని ఎద్దేవా చేశారు. అయితే ఏప్రిల్ మూడవ వారంలోనే ఎన్నికలన్న సంకేతాల నేపథ్యంలోనే మిగిలి ఉన్న కొద్ది రోజులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో, యుద్ధోన్ముఖులై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నవరత్నాలు, బటన్‌నొక్కుడుల పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న ఇదే జగ్ వారి నుంచి ఎన్నివేల కోట్ల రూపాయలు దోచేశాడో వివరించి చెబితే చాలన్నారు ప్రత్తిపాటి. జగన్‌వైఫల్యాల్ని, నిర్వాకాలను ఎండగడుతునే తెలుగుదేశం- జనసేన కూటమిపై అధికార పక్షం దుష్ప్రచారాలపై అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని, క్షేత్రస్థాయిలోని లోటుపాట్లు గమనించి సరిచేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. అధికారపక్షం ఆగడాలు, సంక్షేమ పథకాల్లో కోతలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటరు వద్దకే నేరుగా పార్టీ శ్రేణులు వెళ్లి వైకాపా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వివరించాలన్నారు.

## చేయగలిగినంతా చేస్తా

**నియోజకవర్గ క్రైస్తవ జేఏసీ సమావేశంలో సత్యానందరావు**



**కొత్తపేట (చైతన్యరథం):** డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమజిల్లా రావులపాలెం గ్రామం శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో నియోజకవర్గ జే ఏ సీ ఆద్వర్యంలో జరిగిన క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు దైవజనులు అందుబాటులో వుంటూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకొని సక్రమ మార్గంలో నడిపించే శక్తి దైవజనులకు వుందని అన్నారు. ఆ ప్రభువు ఆశీస్సులు, మీ ఆశీస్సులు నాకందించి దీవించినట్లయితే మరిన్ని సేవలు అందించి, ఒక సేవకునిగా ఎంతవరకు సేవ చేయగలనో అంతవరకు చేస్తానని అన్నారు. ప్రపంచ శాంతి కోసం సిలువ త్యాగం చేసిన ఏసుక్రీస్తు బోధనలు ప్రకటించే దైవజనులతో కలసి సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ జే ఏ సీ కమిటీలో ఉండే అందరితోనూ ఎన్నో ఏళ్లగా పరిచయాలు ఉన్నాయని అన్నారు.ఎవరికి ఏ సమస్య వచ్చినా అందరికీ అందుబాటులో ఉంటానని సత్యానందరావు తెలిపారు.

## బీసీల వ్యతిరేకి జగన్

**- టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మీర్జా మాజేద్ రజా**



**పామర్రు (చైతన్యరథం):** జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీసీలకు ఏ ఒక్క సంక్షేమం కూడా అమలు చేయలేదని, బీసీలకు పూర్తి వ్యతిరేకి జగన్‌రెడ్డి అని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మీర్జా మాజేద్ రజా ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం సగటు ఏడాది బడ్జెట్ రూ 1.41 లక్షల కోట్లు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను పక్కగా అమలు చేశామని, జగన్ రెడ్డి ఏడాది సగటు బడ్జెట్ 2.29 లక్షల కోట్లుగా ఉన్నప్పటికీ బీసీలకు చెందిన సుమారు 30 పథకాలను రద్దు చేశారన్నారు. ఆదరణ, కార్పొరేషన్ రుణాలు, విదేశీ విద్య, పెళ్లి కానుకలు ,స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ,బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్ శిక్షణ ,బీసీ భవన్స్ నిర్మాణం ,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, ఎస్ఎఫ్‌డీబీ పథకాలు, పీఎంఎం ఎస్‌వై పథకాలు, చంద్రన్న భీమ,మ మత్స్యకారులకు చెరువులు, హేచరీలలో చేప పిల్లల పెంపకం, చెరువుల్లో విడుదల, బోట్లు ఆధునికీకరణ సాయం,రజకులకు వాషింగ్ మిషన్లు పంపిణీ, మహిళలకు పారిశ్రామిక రాయితీలు, చేనేత త్రిఫ్ట్ ఫండ్ నిర్వీర్యం ,నేత కార్మికులకు శిక్షణ, మౌలిక పరిపాల కల్పన ,చేనేతలకు పావుల వడ్డీ రుణాలు,నూలు కొనుగోలు పై సబ్సిడీ ,ఎన్‌హెచ్‌డీపీ పథకాలు, కొత్త మగ్గాలు ఏర్పాటులకు సబ్సిడీలు, మలబరీతోటల పెంపకానికి ప్రోత్సాహం, వీవర్స్ క్రెడిట్ కార్డు స్కీం,ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు కొనుగోలు, గీత కార్మికుల సొసైటీలకు ఆర్థిక సాయం, ఈత తాటీ చెట్ల పెంపకానికి ప్రోత్సాహం, గొర్రెలు, మేకల పెంపకానికి ప్రోత్సాహం, ఎన్‌బీసీఎఫ్‌డీసీ ద్వారా కేంద్ర రుణాలు. బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఐదేళ్లలో దాదాపు రూట్ 40 వేల కోట్లు ఖర్చు చేశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 4.02 లక్షల మందికి రూ 3200 కోట్లు రుణాలు ఇచ్చారు. 1975 మందికి విదేశీ విద్య అందించాం.స్టడీ సర్కిల్స్ ద్వారా 9224 మందికి శిక్షణ ఇచ్చి ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు.

# కర్పూరి ఠాగూర్‌కు ఘన నివాళి

**- రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్**



**విజయవాడ (చైతన్యరథం):** కర్పూరి ఠాగూర్ చిత్ర పటానికి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ జన నాయక్ కర్పూరి ఠాగూర్‌కి "భారతరత్న" అవార్డ్ ఇవ్వడం బీసీలకు సుదినం అని అన్నారు. బి సి నాయీబ్రాహ్మణ కులానికి చెందిన ఠాగూర్ రెండుసార్లు బీహార్ కి ముఖ్యమంత్రిగా పని చేసి ఘనత వహించారని, ఈయన సోషలిస్ట్ వాది, రాజకీయాల్లో ప్రభుత్వం తరపున తనకు వచ్చే జీతం తప్ప ఒక్క రూపాయి కూడా ఆశించకుండా సేవలందించిన గొప్ప రాజకీయ నాయకుడని, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధుడని, 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించి చేరసాలలో ఉండి వచ్చిన వ్యక్తి,ఠాగూర్ గారని,70వ దశకంలోనే బీహార్ రాష్ట్రంలో బీసీలకు 24 శాతం రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి అని, ఇంగ్లీషుని నిర్బంధ విద్య నుంచి తొలగించి, మాతృభాషను నిర్బంధ విద్యగా మార్చిన మహా నాయకుడు అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఉండి కూడా చినిగిన దోవతీతో మీటింగ్‌లకు హాజరయ్యే వారని, ఎవరైనా విరాళాలు ఇస్తే ప్రభుత్వ ఖజానాకు జమ చేసేవారని,ఇటువంటి నీతి నిజాయితీపరుడైన వ్యక్తి బీసీల్లో పుట్టడం మా అందరికీ గర్వకారణం అన్నారు. రాజకీ యాలలో ఓటమి ఎరుగని నాయకుడిగా ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి అన్నారు. దేశ చరిత్రలో ఒక బీసీకి భారతరత్న అవార్డు దక్కడం సంతోషించవలసిన విషయమని, టీడీపీ బీసీల పక్షపాతి అని, తెలుగుదేశం పార్టీ పరంగా మేము అందరం ఆయనకు ఘన నివాళులు అర్పించడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి,ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, రాష్ట్ర బీసీ గౌడ సాధికారిక కార్యదర్శి బొల్లా వెంకటేశ్వరరావు గౌడ్, రాష్ట్ర బీసీ నాయకులు బత్తుల దుర్గారావు,పాలడుగు దుర్గ ప్రసాద్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## పేదవారి ఆకలి తీర్చడమే తెలుగుదేశం ధ్యేయం!

**- 569 రోజులుగా ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్**



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో నిర్విరామంగా 569 రోజులుగా జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్ లో అన్న దాన మహా యజ్ఞం కొనసాగుతుంది. నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు,ఈరోజు అన్న క్యాంటీన్లో 1218 మంది కడుపునిండా భోజనం చేశారు. ఈరోజు టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వితరణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు.

ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, శ్రీరాం చిన్నబాబు, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, కట్టా వెంకట నరసింహారావు,మైనేని రాధాకృష్ణ,కేశి నాగేశ్వరరావు,దేవులపల్లి రామస్వామి,షేక్ షరీఫ్, ఈమని కిషోర్ గార్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పితాని శ్రీనాథ్, షేక్ ఇంతియాజ్, కావేటి కోటి, మార్తి అచ్చయ్య,సూరా సతీష్, కాటగాని స్వామి,కుంభ కోటి,సర్వేపల్లి శ్రీనివాస్, వేట వెంకయ్య, మెకానిక్ సత్య తదితరులు పాల్గొన్నారు.

## చేతగాని పాలనకు ప్రజలు స్వస్తి పలకాలి : సౌమ్య

**- 13వ వార్డులో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ (చైతన్యరథం) :** రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి దుర్మార్గపు, చేతగాని పరిపాలనకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందని మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు. బుధవారం నాడు నందిగామ పట్టణం 13వ వార్డు నందు శ్రీ సాయి దుర్గ రెసిడెన్సీస్ అపార్ట్మెంట్ నందు పట్టణ తెదేపా కౌన్సిలర్లు, స్థానిక తెదేపా నేతలతో కలసి బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు అవినీతిని ఎండగట్టాలి. చంద్రబాబు నాయుడు పై రాష్ట్ర ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని ఆమె అన్నారు. కులాలు మతాలు ప్రాంతాల మధ్య చిచ్చులు పెడుతూ జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టిస్తూ బడుగు బలహీన వర్గాల వారిని అణగదొక్కుతున్నాడు. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేని ప్రభుత్వాన్ని జగన్‌రెడ్డి నడుపుతున్నాడని ఆమె ఎద్దేవా చేశారు. నాలుగున్నర ఏళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి ఉద్ధరించిందేమీ లేదుయువత నిరుద్యోగులై



రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోతున్నారన్నారు. మళ్లీ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే తప్ప మార్గం లేదని ప్రజలు గ్రహిస్తున్నారు..మరో రెండు నెలల్లో ప్రజల ఆశలు ఫలించబోతున్నాయని ఆమె తెలియజేశారు.

## రా.. కదలి రా.. సభకు

# జనం వచ్చారో లేదో ప్రజలంతా చూశారు

- జనాన్ని చూసి మతి భ్రమించి మాట్లాడుతున్న తోట త్రిమూర్తులు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు



**మండపేట (చైతన్యరథం):** "రా..కదలి రా.." సభకు వచ్చిన అశేష జనాన్ని చూసి తట్టుకోలేకే ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నారని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వేగుళ్ళ పాల్గొని మాట్లాడారు. మండపేట సభకు వచ్చిన జన ప్రభంజనాన్ని చూసి తమ పార్టీ అధినేత చంద్రబాబు ఎంతో ఆనందపడ్డారన్నారు. ఎన్ని వేల మంది వచ్చారో ప్రజలు ప్రత్యక్షంగా చూసార న్నారు. టీవీలు పేపర్లలో సైతం గమనించారన్నారు. అలాగే తనను పైకి లేవదానికి జిల్లా కేంద్రంలో పెట్టల్సిన సభను మండపేటలో పెట్టారని తోట ఎద్దేవా చేయడం విడ్డూరంగా వుందన్నారు. ఇప్పటి వరకు 10 సభలు జరిగితే ఒకే ఒక్కటి జిల్లా కేంద్రంలో పెట్టారన్నారు. మిగిలినవన్నీ జిల్లా కేంద్రంలో కాకుండా వేరొక చోట పెట్టారన్నారు. అదే విధంగా అధినేత ఇష్ట ప్రకారం సభను మండపేటలో పెట్టడం జరిగిందన్నారు. అంతే తప్పా తనను లేపాల్సిన అవసరం లేదన్నారు. ఇక్కడి ప్రజలంతా తన వెన్నంటే వుంటారని, వీరి అండదండలతోనే మండపేట టీడీపీ కంచుకోటగా గుర్తింపు తెచ్చుకుందన్నారు. పది రోజులు క్రితం సీటు విషయమై మాట్లాడేందుకు జగన్ అపాయింట్మెంట్ కావాలని సజ్జల రామకృష్ణారెడ్డినీ, ధనుంజయ రెడ్డిని తోట కలిసి అడిగిన విషయం వాస్తవం కాదా సమాధానం చెప్పాలని అని ప్రశ్నించారు. వాళ్ళు అవకాశం ఇవ్వకపోయే సరికి మిథున్ రెడ్డి గారిని కలిసి మండపేట సీటు తన వల్ల కాదనీ, రామచంద్రపురం సీటు ఇప్పించాలని కోరిన విషయం వాస్తవమో కాదో తోట చెప్పాలన్నారు. ఎమ్మెల్సీ తోట పై కార్యకర్తలు ఎవ్వరికీ నమ్మకం లేదన్నారు. ఆయన ఏ పార్టీ అధికారంలో వుంటే అందులోకి జంపు అయిపోతారనీ సొంత కార్యకర్తలే చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తన కోసం కాకపోయినా వైసీపీ కార్యకర్తలు కోసమైనా జీవితాంతం నేను వైసీపీ లోనే వుంటానని తోట ప్రమాణం చేయాలని కోరారు. సొంత ప్రభుత్వం చేతే 10 కోట్ల 68 లక్షలు తోట అనుచరుడు షయ్యాద్ రబ్బానీకి ఫెనాల్టి వేసుకున్న చరిత్ర తోటదన్నారు. అటువంటి వ్యక్తి తనపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. అదే విధంగా రౌడీ యిజంపై స్పందిస్తూ తాను రౌడినీ కాదని చెప్పకుండా వాళ్ళు కాదా వీళ్ళు కాదా అని సాకులు చూసుకోవడం తోట రౌడీ యిజాన్ని ఆయనంతట ఆయనే ఒప్పుకున్నట్లు అయిందన్నారు. అదే విధంగా కార్తీక మాస భోజనాలు అనే గౌరవంతో ఇప్పటి వరకు తోట పెట్టిన వన భోజనాలపై ఎటువంటి వాఖ్యానాలు చేయలేదన్నారు. 60 వేల మంది తిన్నారని డప్పులు కొట్టుకున్నా అసలు వాస్తవాలు ఏమిటో అందరికీ తెలుసన్నారు. ఇవన్నీ మీరే కదలేసారు కాబట్టి తాను మాట్లాడాల్సి వస్తుందన్నారు. భోజనాలకు ఎన్ని ప్లేట్లు ఆకులు తెచ్చారో అందరికి తెలుసన్నారు. 15 వేల మందికి సరిపడా కిరాణా సరుకులు పురమాయించడం వాస్తవమో కాదో సమాధానం చెప్పాలన్నారు. ఇంకా బియ్యం ఎక్కడి నుండి తెచ్చారో, వారికి డబ్బులు ఇచ్చారో లేదో అన్నీ తెలుసునన్నారు. తోట రప్పించిన బియ్యం ఆయనకే తెలియకుండా కొందరు పక్కదారి పట్టించిన విషయం కూడా తమకు తెలుసునన్నారు. అలాగే టిడ్కో ఇళ్ళ విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తోట గొప్పలు చెబుతున్నారని, అయితే ఆయన పక్కనే వున్న రెడ్డి రాధాకృష్ణ ఈ విషయాన్ని ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. రాజుబాబు అబద్ధం ఆడరని, ముఖ్యమంత్రి జగన్ మాట ఇచ్చి తప్పాడో లేదో ఆయనే సమాధానం చెప్పాలని కోరారు. ఎందుకంటే గత ఎన్నికల్లో రాజబాబే ఎన్నికల ప్రచారం లో టిడ్కో రుణాలు రద్దు అని ప్రజలకు చెప్పడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ తోట కు శెట్టి బలిజలు అంటే పడదని, అందుకనే వారి హౌసింగ్ బిల్లులు ఆపేస్తే తానే కోరినప్పటికీ ఇప్పటి వరకు మంజూరు చేయలేదన్నారు. తమ టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత పెండింగ్ బిల్లులు మంజూరు చేసి ప్రజలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల ద్రోహి జగన్



- ఆసరా పేరుతో డ్వాక్రాకు టోకరా - నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా

**పామర్రు (చైతన్యరథం):** అధికారాన్ని అబద్దాలు వల్లె వేయడానికి ఉపయోగిస్తున్నందుకు జగన్ రెడ్డి కాస్తైనా సిగ్గుపడాలని తెలుగుదేశం పార్టీ పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళా లోకాన్ని నిండా ముంచారు. డ్వాక్రా మహిళలకు గతంలో చంద్రబాబు రూ.5 లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలిస్తే, రూ.3 లక్షలకు కుదించడమే ఉద్ధరించడమా? 45 ఏళ్లకే పెన్షన్ అని ఊదరగొట్టి ఎగ్గొట్టడం న్యాయం చేయడమా? డ్వాక్రా వ్యవస్థను తెచ్చి రాష్ట్రంలోని మహిళల్ని అతర్జాతీయ వేదికపై నిలబెట్టిన చరిత్ర చంద్రబాబుది. ఇంతింతై వటుడింతై అన్నట్లు ఎదిగిన డ్వాక్రా వ్యవస్థ పాలిట శని గ్రహం జగన్ రెడ్డి ఆయన అన్నారు. డ్వాక్రా మహిళలు దాచుకున్న రూ.10 వేల కోట్ల పొదుపు సొమ్మును స్వాహా చేసేందుకు కుట్ర చేశారు. అభయహస్తం నిధి రూ.2100 కోట్లు లాక్కున్నారు. చంద్రబాబు హామీ మేరకు డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా రూ.18600 కోట్లు చెల్లించారు. అయినా చేయలేదంటూ జగన్ రెడ్డి ప్రచారం చేయడం సిగ్గుచేటు. 2014 ఏప్రిల్ 1 నాటికి డ్వాక్రా ఎన్.పి.ఏలు 10.33 శాతం ఉండగా 2019 ఏప్రిల్ 1 నాటికి 1.56 శాతానికి తగ్గించిన ఘనత చంద్రబాబుది. కానీ 18 శాతం అంటూ చెప్పడానికి కాస్తైనా సిగ్గుపడాలి. అప్పుకి, అవుట్ స్టాండింగ్ అమౌంట్‌కి తేడా తెలియని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండడం మన దౌర్భాగ్యమని ఆయన ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో మహిళలపై గంటకో దాడి, పూటకో అత్యాచారం, రోజుకో హత్య జరుగుతున్నాయి. గంజాయి, మద్యం అమ్మకాలతో అరాచకాలు పేట్రేగాయి. అయినా మహిళల్ని ఉద్ధరించానంటూ జగన్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున దుర్గమ్మ దర్శనానికి వెళ్తున్న అక్క చెల్లెమ్మలను బూటు కాళ్లతో తన్నించారు. సీఎం ఇంటి సమీపంలో ఒక యువతిపై సామూహిక అత్యాచారం చేసిన నిందితుడు 'వెంకట్రెడ్డి'ని ఇంత వరకూ పట్టుకోలేదు. ఇక ఆసరా పేరుతో చేస్తున్న టోకరా మరింత దుర్మార్గం. చేసిన పాపాలు వెంటాడుతాయన్న విషయాన్ని జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలి. పిక్కటి చిరునవ్వుతో మహిళలకు చేసిన మోసం చాలు. మద్య నిషేధం పేరుతో కల్తీ మద్యాన్ని తాగించి వారి మాంగళ్యాలు తెంచింది చాలు. మిస్టర్ జగన్ రెడ్డీ.. నీ పాలనలో దగా పడ్డ ప్రతి ఒక్కరూ నిన్ను గద్దె దించే స్టార్ క్యాంపెయినర్లు కాబోతున్నారు. నిన్ను గద్దె దించి గుడ్లలూడగొట్టి తరిమి కొట్టే రోజు దగ్గర్లోనే ఉందని గుర్తుంచుకో అని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, నియోజకవర్గ తెలుగుమహిళలు, తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.



అనంతపురం పార్లమెంట్ టీడీపీ కార్యాలయం నందు పార్లమెంట్ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అక్కాచెల్లెమ్మలు అంటూనే నట్టేట ముంచిన జగన్

- విలేకరుల సమావేశంలో జీవి ఆంజనేయులు



**వినుకొండ (చైతన్యరథం):** ఏపిలో అక్క చెల్లెమ్మలు అంటూనే నట్టేట ముంచిన మోసకారి సీఎం జగన్ రెడ్డి అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవి అంజనేయులు ఆరోపించారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ .. ఏపిలో అక్క చెల్లెమ్మలు అంటూనే నట్టేట ముంచిన మోసకారి సీఎం జగన్ రెడ్డి అని, మహిళల అభయ హస్తం నిధుల్నీ లాగేసుకున్నా ఘనుడు జగన్ రెడ్డి అని అన్నారు. జగన్ రాగానే డ్వాక్రా మహిళలకు సున్నావడ్డీ రాయితీని రూ.3 లక్షలకు తగ్గించి, మద్యం నిషేధం హామీని మరిచి, నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజలు ప్రాణాలు హరించాడని, కల్తీ మద్యంతో సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం ప్రియుల్నే తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన ఘనత జగన్‌దే నని, ఏ ముఖం పెట్టుకుని ప్రజల దగ్గరి కెళ్లి ఓటు అడుగుతారని అన్నారు. దేశంలో మహిళల పై జరిగే నేరాల్లో మూడోవంతు ఏపీలోనే జరిగాయని, దిశా చట్టం జగన్ ప్రచారార్భాటానికే పరిమితమైందని, మహిళలను ఉద్ధరించినట్లు జగన్ చెప్పుకోవడం మోసకారితనమేనని అన్నారు.

## ఇచ్చేది గోరంత.. దోచేది కొండంత : పాశిం సునీల్



**గూడూరు (చైతన్యరథం):** ఇచ్చేది గోరంత ,దోచేది కొండంత, మహిళల మాంగల్యాలను తెంచుతున్న ముఖ్యమంత్రి అంటూ పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గం ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రన్న పాలనలో డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిమంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ.20 వేలు లబ్ధిపొందారు. జగన్ రెడ్డి పాలనలో15 వేలకు తగ్గిపోయింది. ఈ రకంగా 50 లక్షలమంది డ్వాక్రా మహిళలకు ఈ ముఖ్యమంత్రి టోకరా వేశారు. నేడు రాష్ట్రంలో కోటీ 14 లక్షలమంది డ్వాక్రా మహిళలుంటే 79 లక్షలకే కుదించారు. ఈ రకంగా 35 లక్ష లమందికి మొండిచేయి చూపారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి రూ. 2 లక్షల విలువ గల నాసిరకం మద్యం అమ్మార న్నారు. అందులో 30 వేల మంది అకాల మృత్యువాత పడ్డారు. నిత్యా వసర వస్తువులపై ధరలు పెంచి ఒక్కో కుటుంబంపై 57 నెలల పాలనలో రూ. 3 లక్షల భారం వేశార న్నారు. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీ రూ.5 లక్షలకు వర్తింపజేస్తే, దాన్ని ఈ ప్రభుత్వం రూ. 3 లక్షలకు కోత కోసి మోసం చేశాడు. ఆ రూ. 3 లక్షలకు కూడా సున్నా వడ్డీ కేంద్రమే భరిస్తోందన్నారు. ఉచితంగా ఇళ్లు ఇస్తానని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక మహిళ నుంచి రూ. 10 వేల నుంచి రూ. 30 వేలు బలవంతంగా వసూలు చేశారన్నారు. చంద్రన్న అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి ఏడాది నుంచే 3 వేల ఇళ్లు ఇచ్చి ఉండేవారు. వాయిదాల వల్ల ఒక్కో అవ్వాతాత రూ.30 వేలు నష్టపోయారు.

పెళ్లి కానుకల రద్దు వల్ల కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న దాడుల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉందన్నారు. ఈ ముఖ్యమంత్రి అందించేది ఆసరా కాదు అందరికి టోకర వేసున్నాదని ఎద్దేవా చేశారు.

రాబోయే ఎన్నికలలో ఈ ప్రభుత్వం ఇంటికి పోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోను శివకుమార్, పల్లి కోటేశ్వరరావు, కస్తూరి గురవయ్య, నెలటూరు చిరంజీవి, కుంచం మల్లికార్జున్,మహా జనసేన అధ్యక్షుడు చేవూరు సురేంద్ర, వేముల సునీల్,గుండాల సందీప్, ఎల్లసిరి నాగార్జున,తూపిలి చందు అల్లం వెంకట సాయి, మహిళలు గుండాల భారతి ,దాసరి శైలజ,నేలటూరు సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమికి మమతా షాక్

## - ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటన - అదే బాటలో ఆప్

**కోల్‌కతా:** వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. బెంగాల్‌లో సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్‌తో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని తెలిపారు. ఫలితాల తర్వాతే పొత్తుపై తుది నిర్ణయం తీసుకుంటామని దీదీ వెల్లడించారు. 'బెంగాల్ వరకు సీట్ల పంపకం విషయంలో మా పార్టీ కాంగ్రెస్‌తో టచ్‌లో లేదు. ఈ అంశంపై మేం ఇప్పటివరకు ఆ పార్టీలో ఎవరితోనూ మాట్లాడలేదు. మా రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో మేం ఒంటరిగా పోటీ చేస్తాం. ఎన్నికల తర్వాత అఖిల భారతస్థాయిలో నిర్ణయం తీసుకుంటాం' అని మమత స్పష్టం చేశారు. బెంగాల్‌లోని మొత్తం 48 లోక్‌సభ స్థానాల్లో కేవలం రెండింటిని మాత్రమే కాంగ్రెస్‌కు ఇచ్చేందుకు తృణమూల్ ముందుకు వచ్చిందని సమాచారం. కానీ కాంగ్రెస్ మాత్రం 10 నుంచి 18 సీట్లు డిమాండ్ చేసిందని తెలిసింది. మమత ఇందుకు అంగీకరించని నేపథ్యంలో... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌధరి ఆమెపై విమర్శలు చేశారు. ఆమె అవకాశవాదని, సొంత బలంతో పోటీ చేయడం ఎలాగో కాంగ్రెస్‌కు తెలుసని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల మధ్యే బెంగాల్ సీఎం నుంచి తాజా ప్రకటన వెలువడింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో కాంగ్రెస్ 4 స్థానాలు గెలుచుకోగా... 2019లో ఆ సంఖ్య రెండుకు పడిపోయింది. ఈ ప్రదర్శన కూడా ఆ పార్టీతో పొత్తుకు టీఎంసీ అనాసక్తికి కారణమని విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి.

రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతోన్న భారత్ జోడో న్యాయ యాత్రపైనా మమత విమర్శలు చేశారు. గురువారం ఈ యాత్ర బెంగాల్‌లోకి ప్రవేశించనుంది. 'వారు మా రాష్ట్రానికి వస్తున్నారు. దాని గురించి నాకు సమాచారం ఇవ్వాలన్న మర్యాద వారికి లేదు' అని ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బెంగాల్‌లోకి ప్రవేశించిన తర్వాత ఈ యాత్రలో తమ పార్టీ పాల్గొనకపోవచ్చని టీఎంసీ నేత ఒకరు వెల్లడించారు. ''కాంగ్రెస్ నుంచి మాకు అధికారిక ఆహ్వానం అందలేదు. ఒకవేళ అందినా... మేం అందులో పాల్గొనకపోవచ్చు' అని తెలిపారు.

**కాంగ్రెస్ స్పందన**

'భాజపాను ఓడిస్తామని, అందుకోసం ఏమైనా చేస్తామని మమత బెనర్జీ చెప్పారు. మమతాజీ, తృణమూల్ పార్టీ... ఇండియా కూటమికి బలమైన పిల్లర్ అని రాహుల్ స్పష్టంగా చెప్పారు. ఆమె లేకుండా ఇండియా కూటమిని ఊహించుకోలేం. అలాగే భారత్ జోడో న్యాయ యాత్రలో చేరాల్సిందిగా కూటమికి చెందిన అన్ని పార్టీలను ఆహ్వానిస్తున్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు పలుమార్లు ప్రకటించారు' అని కాంగ్రెస్ వెల్లడించింది. భాజపాను ఓడించాలనే లక్ష్యంతో గత ఏడాది విపక్ష 'ఇండియా' కూటమి ఏర్పడింది. కానీ ఈ ప్రకటనలతో విపక్ష పార్టీల మధ్య లుకలుకలు బయటపడుతున్నాయి.



**అదే బాటలో ఆప్**

లోక్‌సభ ఎన్నికల్లో కలిసికట్టుగా బీజేపీపై పోటీ చేయాలనుకున్న 'ఇండియా' కూటమికి కష్టాలు తప్పేలా కనిపించడం లేదు. లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమబెంగాల్ నుంచి తాము ఒంటరిగానే పోటీ చేస్తామని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ బుధవారంనాడు ప్రకటించిన కొద్ది సేపటికే పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ కూడా వంతపాడింది. పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాల్లో 'ఆప్' ఒంటరిగానే పోటీ చేస్తుందని ప్రకటించింది. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీపై ఆప్ నిర్ణయాన్ని ప్రకటించారు. "పంజాబ్‌లో మేము ఒంటరిగానే పోటీ చేస్తాం. కాంగ్రెస్‌తో పొత్తులాంటివేవీ ఉండవు" అని అన్నారు. ఒంటరిగానే ఎన్నికలకు వెళ్లాలనే పార్టీ పంజాబ్ విభాగం ప్రతిపాదనను ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఆమోదించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. పంజాబ్ సీఎం భగవంత్ మాన్ గతవారం కూడా పంజాబ్‌లోని మొత్తం 13 సీట్లలో ఆప్ ఒంటరిగా పోటీ చేస్తుందని తెలిపారు.

## మమతా బెనర్జీ తలకు గాయం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైనట్లు అధికారులు వెల్లడించారు. బర్ధమాన్ నుంచి కోల్‌కతా తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఆమె తలకు స్వల్ప గాయమైనట్లు తెలిపారు. అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించేందుకు బుధవారం మధ్యాహ్నం సీఎం తూర్పు బర్ధమాన్ వెళ్లారు. అక్కడి నుంచి వాయుమార్గంలో కోల్‌కతా రావాల్సి ఉండగా... వర్షం కారణంగా వాతావరణం అనుకూలించలేదు. దీంతో ఆమె రోడ్డు మార్గంలో బయల్దేరారు. పొగమంచు ఎక్కువగా ఉండటంతో రహదారిపై సమీపంలోకి వాహనాలు వస్తే తప్ప కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో ఎదురుగా ఉన్న మరో వాహనాన్ని తప్పించేందుకు డ్రైవర్ ఉన్నట్టుండి కారుకు బ్రేకులు వేశాడు. దీంతో ముందు సీట్లో కూర్చున్న సీఎం... విండ్‌షీల్డ్‌కు ఢీకొనడంతో తలకు స్వల్ప గాయమైనట్టు అధికారులు వెల్లడించారు. వెంటనే ఆమెను మరో వాహనంలో కోల్‌కతాకు తరలించినట్లు తెలిపారు.

## తోటి సిబ్బందిని కాల్చి, సైనికుడి ఆత్మహత్య



**మణిపూర్ :** భారత్-మయన్మార్ సరిహద్దులో దక్షిణ మణిపూర్‌లో కాల్పులు కలకలం సృష్టించాయి. అస్సాం రైఫిల్స్‌కు చెందిన సైనికుడు ఒకరు తోటి సిబ్బందిపై కాల్పులు జరిపి తర్వాత తనను తాను కాల్చుకొని ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో అరుగురు గాయపడ్డారు. గత ఏడాది మణిపూర్‌లో రెండు జాతుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలు దేశవ్యాప్తంగా ఆందోళనలు రేకెత్తించాయి. కాల్పులకు పాల్పడిన సైనికుడిది ఈ ఉద్రిక్తతలకు కేంద్ర బిందువైన చురాచాంద్‌పుర్ కావడం గమనార్హం.

అతడు కుకీ వర్గానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. బాధితులు మైతేయ్ వర్గానికి కానీ, మణిపుర్ కానీ చెందినవారు కాదని సమాచారం. ఈ సైనికుడి అసాధారణ ప్రవర్తనకు గల కారణాలపై ఉన్నతాధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఎటువంటి వదంతులకు తావులేకుండా ఉండేందుకు అస్సాం రైఫిల్స్ ఈ ఘటన వివరాలు వెల్లడించింది. బాధితులు ఎవరూ మణిపుర్‌కు చెందినవారు కాదని తెలిపింది.

## ఎయిరిండియాకు రూ.కోటి జరిమానా

**ఢిల్లీ:** ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాకి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మరోసారి షాక్ ఇచ్చింది. భద్రతకు సంబంధించిన నిబంధనలు ఉల్లంఘించినందుకు గానూ భారీ జరిమానా విధించింది. ఎయిర్ ఇండియా ఉద్యోగి నుంచి అందిన ఫిర్యాదు మేరకు డీజీసీఏ చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు రూ.1.10 కోట్ల భారీ జరిమానా వడ్డించింది. నిర్దిష్ట సుదూర ప్రాంత క్లిష్టమైన మార్గాల్లో నిర్వహించే విమానాల విషయంలో ఎయిర్ ఇండియా సంస్థ భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తోందని ఆ సంస్థలోని ఓ ఉద్యోగి ఫిర్యాదు అందించినట్లు డీజీసీఏ తెలిపింది. ఆ ఫిర్యాదుపై సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది. ఈ మేరకు సంస్థకు భారీ జరిమానా విధించినట్లు స్పష్టం చేసింది. కాగా, ఎయిర్ ఇండియాకు డీజీసీఏ జరిమానా విధించడం వారంలో ఇది రెండోసారి. గత గురువారం కూడా



ఎయిర్ ఇండియా సంస్థకు డీజీసీఏ ఫైన్ వేసింది. పైలట్ల రోస్టరింగ్ నిబంధనలు ఉల్లంఘించినందుకు గానూ ఎయిరిండియాకు రూ.30 లక్షల జరిమానా వేసింది.

## అయోధ్యకు భారీగా భక్తుల రాక...

### - దర్శన వేళలు పొడిగింపు



**అయోధ్య:** అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ అనంతరం లక్షల సంఖ్యలో భక్తులు దర్శనం కోసం క్యూ కడుతున్నారు. మంగళవారం ఒక్క రోజే దాదాపు 5 లక్షల మంది రాముడిని దర్శించుకున్నారని అధికారులు చెబుతున్నారు. వీరిలో 3 లక్షల మంది పగటిపూట దర్శించుకోగా.. మిగిలిన వారు గంటల తరబడి క్యూలైన్లలో నిల్చున్నారు. ఈ సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతుందనే అంచనాల నడుమ ఆలయ దర్శన వేళలు పెంచేందుకు అధికారులు నిర్ణయించారు. ఇప్పటివరకు రెండు విడతల్లో రాత్రి 7 గంటలవరకు రాములవారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇకపై రాత్రి 10 గంటల వరకు భక్తుల దర్శనానికి అనుమతిస్తూ సమయాన్ని పొడగించారు. జనవరి 29వరకు హారతి కోసం ఆన్‌లైన్ బుకింగ్‌లను నిలిపేశారు. అయోధ్యకు ఏటా 5 కోట్ల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

## రిపబ్లిక్ డే.. ఢిల్లీలో 14 వేల మంది పోలీసులతో బందోబస్తు



**న్యూఢిల్లీ :** గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించే కర్తవ్య పథ్ పరిసరాల్లో 14 వేల మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఈ వేడుకలకు 77 వేల మంది అతిథులు హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

రిపబ్లిక్ వేడుకల నేపథ్యంలో ఢిల్లీని 28 జోన్లుగా విభజించామని చెప్పారు. ఈ జోన్లలో పోలీసు ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఇక హెల్ప్ డెస్కులు, ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవానికి హాజరయ్యే అతిథులు సమయానికి చేరుకోవాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. చెక్ పాయింట్ల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తామన్నారు.

## పోలీసును కొట్టిన లాయర్లు ..



**లక్నో:** లాయర్లు ఒక పోలీస్‌పై దాడి చేశారు. ఆయనను పట్టుకుని కొట్టారు. దీంతో న్యాయవాదుల నుంచి తప్పించుకునేందుకు ఆ పోలీస్ అధికారి ప్రయత్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సబ్ కలెక్టరేట్ పోలీస్ పోస్ట్ ఇన్‌ఛార్జ్ దుర్గేష్ సింగ్ కొందరు న్యాయవాదులతో ఘర్షణకు దిగాడు. దీంతో లాయర్లు ఆయనపై ఫిర్యాదు చేసేందుకు ఎస్పీ కార్యాలయానికి బుధవారం వెళ్లారు. అక్కడ పోలీస్ అధికారి దుర్గేష్ సింగ్‌ను న్యాయవాదులు చూశారు. దీంతో ఆగ్రహించిన కొందరు లాయర్లు ఆ పోలీస్ అధికారి వెంటపడ్డారు. దుర్గేష్ సింగ్‌ను పట్టుకుని కొట్టారు. ఈ నేపథ్యంలో లాయర్ల బారి నుంచి తప్పించుకునేందుకు ఆ పోలీస్ అధికారి పరుగులు తీశారు. కాగా, పోలీస్ అధికారి దుర్గేష్ సింగ్‌ను లాయర్లు కొడుతున్న సంఘటనను కొందరు తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో నెటిజన్లు భిన్నంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీస్‌ను చట్టాన్ని పరిరక్షించాల్సిన న్యాయవాదులు కొట్టడాన్ని కొందరు విమర్శించారు.


వ్యవస్థలపై
జగన్ రెడ్డి
అవినీతి
కాటు
HIGH COURT
ANDHRA PRADESH